


2వ పేజీలో...

## గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

- అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి
- ఆడ పిల్లల రక్షణపై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 13, డిసెంబర్ 2024 16 పేజీలు



# కార్పొరేషన్ విధులు పకడ్బందీగా నిర్వహించాలి

- రాబోయే 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలి
- పారిశుద్ధ్య సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి
- వర్షాకాలం కంటే ముందు ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి కావాలి
- వర్షాకాలం కంటే ముందు రాజమండ్రి రహదారి పూర్తి కావాలి : తుమ్మల



2 లో..

ఖమ్మం, కార్పొరేషన్ డిసెంబర్ 12:ప్రభాత వార్త

ఖమ్మం నగర పరిధిలో కార్పొరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ.. ఎన్‌కౌంటర్

## ఏడుగురు మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్, దంతెవాడజిల్లాలో సరిహద్దులో గల సౌత్‌అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో గురువారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయారన్న పక్కా సమాచారంతో నారాయణపూర్, దంతెవాడ,సుక్మా,బీజాపూర్ జిల్లాల డీఆర్‌జీ,ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ ఉమ్మడి బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.

చర్ల, ప్రభాతవార్త :

2వ పేజీలో...



- సౌత్ అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో ఘటన
- మృతుల్లో ఇద్దరు మహిళలు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం



# దరఖాస్తులన్నింటినీ శాస్త్రీయ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక

- రాష్ట్ర ఎస్సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ డా. షమీమ్ అక్తర్
- కమిషన్ సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలేక పోయిన వారు నేరుగా హైదరాబాద్ కమిషన్ కార్యాలయంలో అందజేయవచ్చు..
- కలెక్టరేట్‌లో బహిరంగ విచారణ చేపట్టిన ఎస్సి ఏకసభ్య కమిషన్ చైర్మన్

2 లో..

ఖమ్మం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై స్వీకరించిన దరఖాస్తులన్నింటిని క్రోడీకరించి దానిపై నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని రాష్ట్ర ఎస్సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ డా. షమీమ్ అక్తర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై అధ్యయనం నిమిత్తం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్సి కులాలు, కుల సంఘాలు, వ్యక్తులతో బహిరంగ విచారణ నిర్వహించారు.పలువురు షెడ్యూల్ కులాల సంఘాలు, వ్యక్తులు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై దరఖాస్తులను కమీషన్ కు సమర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, బహిరంగ విచారణలో స్వీకరించిన దరఖాస్తులు, అభిప్రాయాలు అన్నింటిని శాస్త్రీయంగా అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. దరఖాస్తు సమర్పించే వారందరూ ఎలాంటి ఆటంకం లేకుండా స్వేచ్ఛగా సమర్పించాలని కోరారు. వీటన్నింటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తామని

# సుక్మా జిల్లాలో ll మంది మావోయిస్టులు లొంగుబాటు

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సలిజం నిర్మూలన, పునరావాస విధానం, మియాద్ మిలనర్ పథకంతో పాటు మావోయిస్టులు ఉద్యమం పట్ల ఆదివాసీలు ఆకర్షితులు అవుతున్న ఉండేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతుంది.



16వ పేజీలో...

# సమిష్టి కృషితోనే లక్ష్యసాధన సాధ్యం

- మణుగూరు ఏరియా మల్టీడిపార్ట్‌మెంట్ కన్వీనర్ టి.లక్ష్మీపతిగౌడ్



16వ పేజీలో...

# గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

**ఖమ్మం, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** జిల్లాలో గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం అమలుపై జిల్లా మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అబార్షన్లు ఎక్కడ జరుగుచున్నాయో చూసి, ఫిర్యాదులు నమోదు చేసుకొని అన్ని శాఖల సహకారంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. నెలకొకసారి తనిఖీలకు తగిన ప్రణాళిక తయారుచేసి కార్యాచరణ చేయాలని తెలిపారు. కేసులు ఎక్కువగా ఎక్కడ నమోదు అవుతున్నాయో దృష్టి పెట్టి అక్కడ ఆడ పిల్లల రక్షణ (సేవ్ ది గర్ల్ చైల్డ్) పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆడపిల్ల పట్ల వివక్షత పై చర్చ జరిపి చైతన్యం తేవాలన్నారు. టీచర్స్, పేరెంట్ సమావేశాల్లో ఆడ పిల్లల రక్షణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళలను ఉదాహరణగా చూపాలన్నారు. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, బస్ స్టేషన్, మునిసిపల్ కార్పోరేషన్ తదితర జనసమ్మర్ధ ప్రదేశాలలో హోర్డింగ్స్ పెట్టాలని, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, కార్యాలయాల్లో నందు పోస్టర్స్, కరపత్రాలు ప్రదర్శించి అవగాహన కల్పించాలని అన్నారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా అధికారులు ప్రజలకు భేటీ బచావో, భేటీ పడావో పై అవగాహన పెంచి, ఆడపిల్ల పుట్టిన తల్లికి మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా గిఫ్ట్, స్వీట్ బాక్స్ లు పంచి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామాలలో గల ఆశ లు గర్భిణీ స్త్రీ లను గుర్తించే క్రమంలో ఎవరైనా అబార్షన్ చేయించుకొంటే వారి పూర్తి వివరాలను తెలుసుకొని, అవగాహన కల్పించాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు జరిపి, అబార్షన్ జరిపితే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. మన జిల్లాలో కాకుండా పక్క జిల్లాల నుండి ఆర్ఎంపి లు ఇక్కడ అబార్షన్ చేయిస్తున్నారని వారికి డాక్టర్లు సహకరించి, తగిన కమీషనలు ఇస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని వాటిని అరికట్టి, తగిన అవగాహన కల్పించి ఆడపిల్లను రక్షించాలని అన్నారు. మండలంలో, గ్రామాల్లో, అన్ని శాఖ ల సమావేశాలలో సేవ్ ద గర్ల్ చైల్డ్ గురించి మాట్లాడాలని అన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ లీగల్ సెల్ కె వి. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ, లీగల్ సర్వీస్ సెల్ ద్వారా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు కృషి చేయనున్నట్లు, ఆడపిల్ల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసి హెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం అధికారులు డా. చందునాయక్, డా. వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, ఐఎంఎ ప్రెసిడెంట్ డా. నారాయణ రావు, ఫోగ్ససి డా. రహేనా బేగం, డెమో సాంబశివరెడ్డి, జాగృతి ఎన్జిఒ కుముదిని తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ డిపార్ట్మెంట్ కాంట్రాక్టు కార్మికులకు స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలి

**- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా**



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:** సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఎస్సీకేఎస్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. భూక్యా రమేష్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులుగా గత 20 సంవత్సరాల పైచిలుకు నుండి సివిల్ డిపార్ట్మెంట్లో వాటర్ సప్లై డిపార్ట్మెంట్లో పని చేస్తున్న కార్మికులకు అన్ స్కిల్ వేతనాలు, కొన్ని ప్రాంతాల్లో (కొత్తగూడెం , రుద్రాంపూర్) సెమీస్కిల్లుడు వేతనాలు ఇస్తున్నారనీ. కార్పెంటర్ వర్క్ ,మేషన్ వర్క్ ,ప్లంబింగ్ వర్క్ ,వెల్డింగ్ వర్క్ పనులలో నైపుణ్యం గల వారిగా స్కిల్డ్ వేతనాలు ఇవ్వకుండా అన్ స్కిల్డ వేతనాలు ఇస్తున్నారనీ తెలిపారు. కోల్ ఇండియా వ్యాప్తంగా నైపుణ్యం పని కలిగిన పనులు ప్రాంతాల్లో కార్మికులకు స్కిల్ వేతనాలు అమలు చేస్తున్నారని, ఆ విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన సింగరేణిలో నైపుణ్యం గల స్కిల్డ్ పనులు చేస్తున్న కార్మికులకు అన్ స్కిల్డ్ వేతనాలు ఇస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. డ్వీ జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న మాట్లాడుతూ..నైపుణ్యం గల పని చేస్తున్న కార్మికులకు కోలిండియాలో ఇస్తున్న మాదిరిగానే స్కిల్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. శ్రమను బట్టి వేతనాలు అమలు చేసే పద్ధతి రోజుకి సింగరేణి సంస్థలు తగ్గిపోతుందని కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై కార్మిక వర్గం ముక్తకంఠంతో పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు ఇప్పటికైనా కాంటాక్ట్ కార్మికుల శ్రమను గుర్తించి స్కిల్లుడు హైస్కిలు వేతనాలు ఇచ్చే విధంగా కోల్ ఇండియా మాదిరిగా చట్టబద్ధమైన డిమాండ్ లోని అమలు చేయాలని వారు కోరారు. అనంతరం సింగరేణి జిఎం పర్సనల్ గారికి సిఐటియు నేతలు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ సంఘం కోశాధికారి సొర ఐలయ్య బ్రాంచ్ నాయకులు భూక్య రమేష్ భాస్కర్ మాలత్ వీరయ్య బి కృష్ణ రమేష్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఎస్పీని కలిసిన సంతోష్



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ని ఇకలిసిన సందర్భంగా సమాజ హితం, సామాజిక దృక్పథం, పర్యావరణం పై మనిషి బాధ్యత కలిగి ఉండటం పట్ల కొత్తగూడెం మున్సిపాలిటీలో పనిచేస్తూనే ప్రాణధార ట్రస్ట్ పేరుతో సంతోష్ మరియు సభ్యులు చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. అదేవిధంగా యువత అసాంఘిక కార్యక్రమాలకు ఆకర్షితులు అయి జీవితాలు పాడు చేసుకోవద్దని సూచించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందగా ... అందులో ఇద్దరు మహిళలు ఉన్నారు. మావోయిస్టులకు సంబంధించిన ఆయుధాలు, ఇతర వస్తువులు భారీగా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మరింత మంది మావోయిస్టులు చనిపోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ఏడాది బస్తార్ డివిజన్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటి వరకు 217 మంది మావోయిస్టులు మృతిచెందారని డీఐజీ సుదర్‌రాజ్ తెలిపారు.

## దరఖాస్తులన్నింటి శాస్త్రీయ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక

(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు. ఇదివరకు రంగారెడ్డి, నల్గొండ తదితర జిల్లాలలో బహిరంగ విచారణ నిర్వహించడం జరిగిందని, జిల్లాల సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలేకపోయిన వారు హైదరాబాద్ లో నేరుగా కమిషన్ కు వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చని అన్నారు. షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై నిర్వహించిన బహిరంగ విచారణలో 450 మంది వ్యక్తిగతంగా, కుల సంఘాల పరంగా దరఖాస్తులు సమర్పించారు. అనంతరం చైర్మన్ ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలోని ఎస్సి కాలనీ ని సందర్శించి, అక్కడి ప్రజల స్థితిగతులను పరిశీలించారు. ఉపాధికి చేపడుతున్న పనుల గురించి, ప్రభుత్వం నుండి పొందుతున్న సహాయం గురించి, పిల్లల చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాగా చదివించాలని, చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం కలుగుతుందని చైర్మన్ తెలిపారు. అంతకుముందు ఎస్సి వర్గీకరణ పై బహిరంగ విచారణ నిమిత్తం జిల్లాకు వచ్చిన ఎస్సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ డా. షమీమ్ అక్తర్ కు ఎన్ఎస్పీ అతిథి గృహం వద్ద జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎస్సి సంక్షేమ అధికారులు కె. సత్యనారాయణ, అనసూయ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎస్సి కార్పొరేషన్ ఇడిలు నవీన్ బాబు, ఉపేందర్ రావు, రాష్ట్ర కార్యాలయం సూపరింటిండెంట్ సజ్జన్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం

**రుద్రంపూర్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారి దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగుదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా ఈరోజు 12.12.2024 న కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం మీటింగ్ ఏర్పాటు చేసినట్లుగా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వీ. నరసింహారావు మాట్లాడుతూ... మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం మరియు సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వీ. నరసింహారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రమణారావు, మేనేజర్ బి. రామకృష్ణ, రక్షణ అధికారి గోపి కిషోర్, సంక్షేమ అధికారి వి.సందీప్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ ఏ.కిషోర్, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ జి.బాలాజీ, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు మరియు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన రూరల్ ఎస్ఐ

## ఆటో బైక్ స్వాధీనం

*మధిర డిసెంబర్ 12 ప్రభాతవార్త*

మద్యానికి వ్యసనాలకు బానిసలుగా మారి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి గురువారం అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఒక ఆటో ద్విచక్ర వాహనాన్ని స్వాధీనపరుచుకున్నారు. ఈ మేరకు ఎస్సై వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. మధిర రూరల్ పరిధిలోని కృష్ణాపురం గ్రామ శివారు చందన వెంచర్స్ ప్రాంతంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, మధిర నుండి వైరా వైపు కు ఆటోలో వెళుతున్న ముగ్గురువ్యక్తులు పోలీసుల వాహనాన్ని చూసి ఆపకుండా వెళ్లిపోవడంతో సందేహించి వెంబడించి వారిని పట్టుకుని విచారించగా, వారు జిల్లా పరిధిలో పలు ప్రాంతాల్లో నేరాలకు పాల్పడ్డారని ఇదే క్రమంలో మధిర మండల పరిధిలో కూడా చిల్లర దొంగతనాలు చేసినట్లు విచారణలో వారు వెల్లడించినట్లు ఎస్సై లక్ష్మీ భార్గవి తెలిపారు. నిందితులు ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం తునికిపాడు గ్రామానికి చెందిన నల్లబోతు రాజేష్ (32), మధిర పట్టణం ఆర్ సి ఎం చర్చ్ ప్రాంతానికి చెందిన యాపారపు రవికుమార్ (34), నాగవరప్పాడు గ్రామానికి చెందిన తోక వెంకటేష్ (29) లు మధిర పట్టణం హనుమాన్ కాలనీకి చెందిన వేముల వెంకటేష్



(23) అనే వ్యక్తితో కలిసి గ్రూపుగా ఏర్పడి నేరాలకు పాల్పడుతున్నారని విచారణలో నిందితులు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. నిందితులు ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ చేసిన ఆటో తోపాటు మరో ద్విచక్ర వాహనాన్ని విక్రయించేందుకు వీరు వెళుతున్న క్రమంలో అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మరో నిందితుడు వేముల వెంకటేష్ కూడా ఆటో ద్విచక్ర వాహనం చోరీ కేసులో నిందితుడుగా ఉన్నట్లు ఇతను పరారీ లో ఉన్నట్లు ఎస్ఐ వెల్లడించారు. పై ముగ్గురు వ్యక్తులు మధిర మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఇటీవల జరిగిన సాతుపాటి జ్యోతి మన మహిళ నిర్వహిస్తున్న బడ్డీ కొట్టులో చోరీ పాల్పడిన కేసులో ముద్దాయిలుగా ఉన్నారని ఆమె తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట హాజరు పరిచినట్లు ఎస్సై లక్ష్మీ భార్గవి వెల్లడించారు. మధిర మండల పరిధిలో ఇటీవల సరిహద్దు రాష్ట్ర పరిధి నుండి రాకపోకలు సాగిస్తూ కొంతమంది నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులు చోరీలకు పాల్పడుతున్నారని, ఇటువంటి వారిపై సరిహద్దు రాష్ట్ర పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారుల సమన్వయంతో ప్రత్యేక దృష్టిసారించి నియంత్రణ చర్యలు చేపడుతున్నామని ఎస్సై తెలిపారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు, వారిపట్ల అనుమానితుల సమాచారం 100కు డయల్ చేయడం గాని, స్థానిక పోలీసులకు గాని అందించి చోరీలు నేరాలు జరగకుండా పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు తోడ్పాటు అందించాలని ఎస్సై లక్ష్మీ భార్గవి ప్రజలను కోరారు.

# నేరాలు-దారుణాలు

## ఎస్సీవర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణ రాజ్యాం విరుద్ధమని వెంటనే నిలుపదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నియమించిన డా.జస్టిస్ అక్తర్ ఏక సభ్య కమిషన్‌కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ ఎస్.మధుసూదన్‌రావు, మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మడుసు జాకబ్రా,రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో.కన్వీనర్ కూరపాటి రవీందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షురాలు నక్కా సృజన వినతి పత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ అక్రమమని, ఆర్టికల్ 341 కింద వర్గీకరించడం అన్యాయమని, రాజ్యాంగ విరుద్ధమని, పార్లమెంట్‌లో బిల్లుపెట్టకుండ వర్గీకరించడం సరికాదని అన్నారు. పెరిగిన ఎస్సీ జనాభాను దృష్టిలో పెట్టుకుని ఎస్సీ రిజర్వేషన్లను 15శాతం నుంచి 25శాతం పెంచాలని డిమాండ్ చేశారు.

## యూఆర్ఎస్‌ను సందర్శించిన ఎంఈఓ



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎం. ఈ. ఓ ప్రభుదయాల్ గురువారం సందర్శించారు. ఈ ప్రత్యేక పాఠశాలను కేవలం అవసరం ఉన్న విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నందున ఈ పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్వాహకులను సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందున అదే రీతుల్లో ప్రతి ఒక్కరు విద్యార్థుల సంక్షేమం కోసం పని చేయాలన్నారు. అవసరం ఉన్న విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు, స్కేలు అందించి చక్కగా చదువుకోవాలని సూచించారు.

## ముగిసిన సీఎం కప్ క్రీడల పోటీలు.



*వేంసూర్.డిసెంబర్ 12 ప్రభాతవార్త.*

వేంసూర్ మండలంలోని వేంసూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో గురువారం రోజున సీఎం కప్ క్రీడలకు సంబంధించి విద్యార్థులకు కబడ్డీ,వాలీబాల్,కోకో ఇతర క్రీడలు నిర్వహించారు, పల్లెల నుండి ప్రపంచ స్థాయి వరకు విద్యార్థుల్ని ముందుకు తీసుకెళ్లడం కొరకు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సీఎం కప్ కార్యక్రమానికి సంబంధించి,వేంసూర్ మండలంలో ని వివిధ గ్రామాల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ క్రీడల్లో విజయం సాధించిన వారికి ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎంపీడీవో నాగేశ్వరరావు,ఎంఈఓ చల్లంచర్ల. వెంకటేశ్వరరావు,ఎంపీఓ రంజిత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్,సర్టిఫికెట్స్,సిల్డ్స్ అందించడం జరిగింది.ఈ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఢీ 2 సెలబ్రిటీ జాను లిరికి ఘన సన్మానం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

డాన్స్ షో ఢీ 2 సెలబ్రిటీ విజేతగా నిలిచిన జాను లిరి కి దండు సారయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ముందుగా ఇల్లెందుకు విచ్చేసిన జానులిరికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా ఊరేగింపుగా పట్టణంలోని నిర్వాసిత కాలనీకి చేరుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ



మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, దండు సారయ్యలు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాను లిరి డాన్స్ పై ఉన్న మక్కువతో చిన్ననాటి నుంచి ఎన్నో ఒడిదుడుకులు, అవమానాలు భరించిందని, అయినప్పటికీ ధైర్యంతో, డ్యాన్స్ లో తన సత్తా చాటాలని కృషి పట్టుదలతో ఢీ డ్యాన్ షోలో తన సత్తా చాటి విజేతగా నిలిచిందన్నారు. దండు సారయ్య ఆధ్వర్యంలో పట్టణంలో జానులీరికి సన్మానం ఏర్పాటు చేయడం కళాకారులను ప్రోత్సహించడం గొప్ప విషయం అన్నారు. కల ఎవరి సొత్తు కాదని సాధించాలనే లక్ష్యం ముందు అన్ని దిగదుడుపే అన్నారు. వచ్చే దసరా ఉత్సవాల్లో లావణ్య సినిమా ఇల్లెందుకు జానులీరి ముఖ్యఅతిథిగా హాజరై పట్టణ ప్రజలను అలరించారని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ వార రవి, జాను లిరి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పోలింగ్ బూతులపై రాజకీయ పార్టీలతో అధికారుల సమీక్ష



*నవేంసూర్ డిసెంబర్ 12 ప్రభాత వార్త*

గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఎన్నికలు నిర్వహించనున్న అధికారులు ఇప్పటినుండే ఆప్రమత్తమవుతున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఏంసూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో పోలింగ్ బూతులు ఎక్కడెక్కడ అవసరమో తదితర వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో 23 గ్రామపంచాయతీలో 244 వార్డులో పోలింగ్ బూతులు విషయం గురించి ఎంపీడీవో హాజరైన టిఆర్ఎస్ కాంగ్రెస్ తెలుగుదేశం సిపిఐ సిపిఎం నాయకులతో చర్చించడం జరిగింది. ఆడచర్లపాడు పంచాయతీలో మొద్దులగూడెం పంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాజకీయ నాయకులు అధికారులకు సూచించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ ఓ రంజిత్ కుమార్ మాజీ ఎంపీపీ పగట్ల వెంకటేశ్వరావు కాంగ్రెస్ పార్టీ నుండి సోమిరెడ్డి తెలుగుదేశం పార్టీ నుండి బొంతు భాస్కరరావు బిజెపి పరస రాంబాబు పలు పార్టీల నుండి తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ సమిష్టిగా గత 16 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో భాగంగా బల్ల కాళిదాసు గురుస్వామి ,పెండెం శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో గ్రామంలో అయ్యప్ప స్వామి పల్లకి సేవను నిర్వహించి అనంతరం శ్రీ గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ ,అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నిర్వహించి పడిని వెలిగించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మంగళహారతి ,ధూప, దీప నైవేద్య కార్యక్రమాలను నిర్వహించారు .




## వృథాగా మిషన్ భగీరథ నీరు

**-సమస్యను పరిష్కరించాలని మార్కెట్ వాసుల వేడుకోలు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో మిషన్‌భగీరథ పైపులైన్‌లు లీకేజీ అయ్యి పేద ప్రజల దాహం తీర్చాల్సిన మంచినీరు రోడ్లు వెంబడి వృధాగా పోతూ దర్శనమిస్తుంది. ఉదాహరణకు కొత్తమార్కెట్‌లోని రోడ్డుపై గత వారం, పది రోజుల నుంచి పైపు లీకేజీ అయ్యి మంచినీరు వృధాగా పోతున్న వచ్చి పరిశీలించిన నాధుడే లేరని మార్కెట్ వాసులు వాపోతున్నారు. త్రాగునీరు రోడ్డుపై అలుగుపోసుకుని బురదమయంగా మారడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్నారు. ఆదివారం మార్కెట్ రద్దీగా ఉంటున్న తరుణంలో నీరంతా ఒక చోటనే నిల్వ ఉండిపోయి దుర్భందం వెదజల్లడంతో నానా అవస్థలు పడుతున్నారు. చికెన్ మార్కెట్‌దారులు కష్టమర్ల కష్టాలను చూడలేక పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా కొందరిని మంచినీటి కోసం నానా కష్టాలు పడుతుంటే రద్దీగా ఉండేకొత్త మార్కెట్ వద్ద మిషన్ భగీరథ పైపు లీకేజీ అయ్యి వృధాగా పోవడం చూసి కలత చెందుతున్నారు. మిషన్ భగీరథ అధికారులు దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.



## కూచిపూడి కళాక్షేత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని యూ.బీ రోడ్డు నందు ఏర్పాటు చేసిన శ్రీజయకూచిపూడి కళాక్షేత్రాన్ని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కళాక్షేత్రంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం మాట్లాడుతూ ... ఆడపిల్లలు చిన్ననాటి నుంచి నాట్యంపై మెలకువలు తెలుసుకుని ఉండాలని, నాట్యకారులంటే సమాజంలో ప్రత్యేక గౌరవం ఉందని అన్నారు. నాట్యచారిణి జయ అద్భుతంగా నాట్యాన్ని నేర్పిస్తుందని, నా కుమార్తె కూడా ఈమె దగ్గరే నాట్యం నేర్చుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ యూనిట్ల కొరకు గిరిజన పంట పొలాలను గుర్తించండి

**-త్వరితగతిన ప్రతిపాదనలు అందజేయాలి**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన గ్రామాలలోని గిరిజన రైతుల సౌకర్యార్థం పీఎం కుసుమ్ పథకాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సోలార్ విద్యుత్ యూనిట్లను నెలకొల్పడానికి అనువైన గిరిజన పంట పొలాలను గుర్తించి వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఫారెస్ట్, కరెంట్, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, ఐకెపి సిబ్బంది సమన్వయంగా సబ్ స్టేషన్ మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న పోడు భూములకు సంబంధించిన గిరిజన రైతుల భూములను గుర్తించి సోలార్ విద్యుత్ యూనిట్లను నెలకొల్పే విధంగా పూర్తిస్థాయిలో సర్వే చేసి త్వరితగతిన ప్రతిపాదనలు అందజేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ఏరియా పరిధిలోని ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా గ్రూపులకు సోలార్ విద్యుత్ యూనిట్లను అనువైన ప్రదేశాలలో మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి మహిళలకు 90 బ్యాంకు రుణం లభిస్తుందని, 10 శాతం లబ్ధిదారుల వాటా ఉంటుందని, మెగా వాట్ ప్లాంట్ నుంచి ఏడాదికి సగటున 15 లక్షల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, సంవత్సరానికి రూ.45 లక్షల ఆదాయం వస్తుందని, ప్లాంట్ నిర్వహణ బ్యాంకు రుణం వడ్డీలు కలిపి సుమారు 20 లక్షలు ఖర్చులు పోను మరో రూ.25 లక్షలు మిగులుతాయని ఆయన అన్నారు. ఈ మెగా విద్యుత్ ప్లాంట్ల వలన పర్యావరణ పరిరక్షణతో పాటు గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం గిరిజన రైతుల పంట పొలాలకు సరిపడా విద్యుత్ అందించి రెండు పంటలు పండించడానికి దోహదపడవచ్చని అన్నారు. సంబంధిత అధికారులు మీ పరిధిలోని గిరిజన గ్రామాలలో పోడు పట్టాలు అందించిన గిరిజన రైతుల కుటుంబాలలోని మహిళా సభ్యులు స్వయం సహాయక బృందాలలో గనక ఉంటే కనీసం నాలుగు ఎకరాల పొలం ఉంటే తప్పనిసరిగా మెగా సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. మహిళా సభ్యులకు సొంత పొలాలు ఉండాలని ఫారెస్ట్ వివాదాలు ఉన్న పొలాల జోలికి వెళ్లొద్దని, అవసరమైతే సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూమిని లీజుకు అయిన తీసుకొని ఏర్పాటు చేయాలని అన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు వలన ఆ గ్రామాలలోని నిరుద్యోగులైన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఈ మెగా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఎంతో ప్రాముఖ్యమని దీని వలన ఫారెస్ట్ వారికి ఎటువంటి అడ్డంకులు ఉండవని అన్నారు. అలాగే కొన్ని గిరిజన గ్రామాలలోని ముఖ్యంగా దమ్మపేట మండలంలోని గండుగులపల్లి గ్రామంలో కొండ రెడ్ల గిరిజనులకు పొడర్ పట్టాలు అందడం లేదని దరఖాస్తులు వస్తున్నాయని, 2005 ముందు ఉన్న వారిని గుర్తించి వారికి పొడర్ పట్టాలు అందించడానికి ఫారెస్ట్ అధికారులు సహకరించాలని అన్నారు. శుక్రవారం నాడు ఎఫ్ ఆర్ ఓ లు మీ దగ్గరలో ఉన్న సబ్ స్టేషన్ల దగ్గర బీట్ ఆఫీసర్లను పంపించి మారుమూల గిరిజన గ్రామాలలో పోడుకు సంబంధించిన గ్రామాల యొక్క వివరాలు సేకరించి ఆ గ్రామాలలో కరెంట్ సౌకర్యం కల్పించే విధంగా వెసులుబాటు కల్పించాలని అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సేకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, రెడ్ కో జీఎం మహేందర్ రెడ్డి, ఎస్ ఓ భాస్కరన్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, ఫారెస్ట్, వ్యవసాయం, విద్యుత్ శాఖ అధికారులు, ఐకెపి ఏపీఎంలు పాల్గొన్నారు.

# మెనో బోర్డులు ప్రతి హస్టల్స్,పాఠశాలల గోడలపై ఉండాలి

**-ఈ నెల 14 నుంచి తనిఖీలకు ఫుడ్‌సేఫ్టీ అధికారుల పర్యటన**

**-ఏజెన్సీ గ్రామాల్లో అవసరమైన వైద్యసేవలందించేందుకు పీవోలు ప్రతిపాదనలు పంపాలి**

**-టెలికాన్ఫరెన్స్‌లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక సెక్రెటరీ శరత్**



భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాల, ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డైట్ చార్జెస్, కాస్మోటిక్ నూతన మెనుకు సంబంధించిన డిస్ప్లే బోర్డు తప్పనిసరిగా ప్రతి ఇన్స్టిట్యూషన్ల ముందు పర్మినెంట్ గోడలపై కానీ, ప్రత్యేకంగా బోర్డుపై వ్రాసి ఉండాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక సెక్రెటరీ శరత్ అన్నారు. గురువారం కమిషనర్ కార్యాలయం హైదరాబాదు నుండి అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్ రెడ్డి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, డిడి ట్రైబల్ అధికారులు, డిటిడివోలతో ఈనెల 14న ప్రతి ఇన్స్టిట్యూషన్లో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహణకు తీసుకోవలసిన కార్యాచరణ పై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నాడు ప్రతి జిల్లాకు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఇన్స్టిట్యూషన్లలో ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన పనులను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులు వస్తున్నందున తప్పనిసరిగా ప్రతి ఇన్స్టిట్యూషన్లలో మెనూ, కాస్మోటిక్ చార్జెస్ డైటింగ్ సంబంధించిన జాబితా పర్మినెంట్ గా రాయించి వారి చేత ప్రారంభోత్సవం చేయించాలని అన్నారు. అలాగే తప్పనిసరిగా పిల్లల యొక్క తల్లిదండ్రులను పిలిపించి ముఖ్యంగా పిల్లల యొక్క తల్లి వచ్చే విధంగా చూడాలని, వంటగది స్టోర్ రూమ్ శుభ్రంగా ఉండేలా సంబంధిత వార్డెన్లు హెచ్ఎం చూసుకోవాలని అన్నారు. ఇన్స్టిట్యూష న్లలో పనిచేయుచున్న ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్, ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు వచ్చిన అతిథులకు ఘనంగా స్వాగతం పలకాలని అన్నారు. పాఠశాల ముందు ప్రత్యేకంగా టెంట్లు వేయించి పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో వచ్చిన అతిథులకు ఇన్స్టిట్యూషన్లలో అమలు చేసే ప్రత్యేకమైన మెనూ గురించి వారికి అర్థమయ్యే రీతిలో ప్రత్యేకంగా తెలియజేయాలని, ప్రతి ప్రతి ఇన్స్టిట్యూషన్లో ఫుడ్ సేఫ్టీ కమిటీతో పాటు పిల్లల సంరక్షణకు వివిధ రకాల కమిటీలు ఏర్పాటు చేశామని అందరికీ తెలిసేలా చేసి అందరితో కలిసి సహపంక్తి భోజనం చేయాలని అన్నారు. వంట చేసిన తర్వాత పిల్లలకు పెట్టేముందు హెచ్ఎం, వార్డెన్, ఉపాధ్యాయులు, తిన్న తర్వాతనే పిల్లలకు వడ్డిస్తామని, వంటగది స్టోర్ రూమ్ ఎప్పుడు శుభ్రంగా ఉంచుతామని పిల్లల యొక్క జాగ్రత్తల గురించి తప్పనిసరిగా ప్రత్యేక అధికారి సమక్షంలో పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ కమిటీ స్టోర్లో సామాన్లు బియ్యం, ఉప్పు, పప్పు నూనెలు, ఇతర సామాన్లు సక్రమ పద్ధతిలో సర్దాలని, నాసిరకంగా ఉన్న సామానులు ఉంటే వెంటనే తీసివేయాలని అన్నారు. హెచ్ఎం, వార్డెన్, ఉపాధ్యాయులు అందరూ స్థానికత పాటించాలని అన్నారు. ఇన్స్టిట్యూషన్లలో స్టీమ్ కుకింగ్ పరికరాలు సరఫరా చేయడం జరిగిందని, అవసరమున్న చోట అవి అమర్చుకోవాలని, కొన్ని ఇన్స్టిట్యూషన్లలో అవసరం లేని వస్తువులు ఏమైనా ఉంటే అవసరం ఉన్న చోట తరలించాలని అన్నారు. అలాగే ఆరోగ్య శాఖామాత్యులు ఏజెన్సీ గ్రామాలలో ఆరోగ్యశాఖ తరఫున గత సమావేశంలో మోలిక వసతులు కల్పించడానికి అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కోరినందున దానికి సంబంధించిన ప్రతిపాదనలు సంబంధిత ఐటిడిఏ పి ఓ లు త్వరిత గతిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని అన్నారు. ఈనెల 14 నాడు నిర్వహించవలసిన ఓరియంటేషన్ ప్రోగ్రాం పట్ల నిర్లక్ష్యం వహించిన సంబంధిత ఇన్స్టిట్యూషన్ల అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ తమరి సూచనలను తప్పనిసరిగా అమలు చేస్తామని, ప్రతి ఇన్స్టిట్యూషన్లో మెనూ, డైట్, కాస్మోటిక్ సంబంధించిన బోర్డులు వ్రాయించి అందరికి తెలిసేలా ప్రదర్శిస్తామని, పిల్లల యొక్క తల్లిదండ్రులను ముఖ్యంగా తల్లులు వచ్చే విధంగా చూస్తామని, ప్రతి ఇన్స్టిట్యూషన్ల ముందు షామియానా టెంట్లు వేయించి ప్రత్యేక మెనూ ప్రకారం భోజనాలు చేయించి వచ్చిన ఫుడ్ కమిటీ స్పెషల్ అధికారులతో మరియు పిల్లల తల్లిదండ్రులను అందరూ పాల్గొనేలా చేసి సహపంక్తి భోజనం చేసేలా ప్లాన్ చేస్తామని ఆయన గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

**- జిల్లాలో మొత్తం 38 పరీక్షా కేంద్రాలు**

**- 13,465 మంది అభ్యర్థులు**

**- సమీక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**





కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త: గ్రూప్ 2 పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ, బయోమెట్రిక్ విధానం పై చీఫ్ సూపరింటెండెంట్లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, డిపార్ట్మెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు మరియు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 15 మరియు 16 తేదీలలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 38 పరీక్షా కేంద్రాల్లో 13465 మంది అభ్యర్థులు గ్రూప్ టు పరీక్షకు హాజరుకానున్నారు అని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల 100 బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష హాల్లో ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్లు అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు పనితీరును సరిచూసుకోవాలన్నారు. అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడి కార్డును తప్పనిసరిగా సరి చూడాలన్నారు. ఉద్దేశించిన రూట్ లో మాత్రమే ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ పత్రాలు తీసుకువెళ్లాలని, పోలీస్ బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, రూట్ అధికారులు, అబ్జర్వర్లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, సంబంధిత శాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9392919706 మరియు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటుచేసిన 040-23542185, 040-23542187 టోల్ ఫ్రీ నెంబర్లకు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంప్రదించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలనికోరారు. ఈ అవగాహన సదస్సులో గ్రూప్ 2 పరీక్షల కన్వీనర్ హరికృష్ణ, డీఎస్పీ ఏఆర్ సత్యనారాయణ (గ్రూప్ 2 పరీక్షల పోలీస్ నోడల్ అధికారి ), సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి అపార్ కార్డు జెనరేట్ చేయాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి**





కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యూడైస్ ప్లస్ అప్డేట్ చేయడం, ప్రతీ విద్యార్థికి అపార్ కార్డు జనరేషన్ లో ఉన్న సందేహాల నివృత్తి గురించి జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పాత కొత్తగూడెం లో ఉన్న ఆనందఖని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ప్రతి మండలం నుండి హాజరైన స్ట్రాంగ్ టీచర్ లకు ప్రత్యేకంగా శిక్షణ అందించనైనది. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ... ఈనెల చివరి వారం లోగా యూడైస్ ప్లస్ లో ఉన్న విద్యార్థులందరికీ అపార్ కార్డు జెనరేట్ చేయాలి అని చెప్పడం జరిగింది. ప్రైవేటు పాఠశాల యాజమాన్యం కూడా విధిగా యూడైస్ డేటా ను అప్డేట్ చేసి ఆపార్ కార్డు జనరేట్ చేయాలన్నారు. విద్యా శాఖ సీఎంఓ యస్. కె. సైదులు మాట్లాడుతూ... రెండో జత యూనిఫాం డిక్లరేషన్ లను వెంటనే తెప్పించి, యూనిఫాం స్టేటస్ ను ఐఎస్ఎంఎస్ లో అప్డేట్ చేసినట్లయితే రెండవ జాతక సంబంధించిన స్టిచ్చింగ్ గ్రాంట్ కూడా రిలీజ్ అవుతుందని తెలియజేశారు. ప్రశస్త్ ఆప్ ద్వారా విద్యార్థులందరినీ అసెస్మెంట్ చేసి దివ్యాంగులను గుర్తించాలి అని అన్నారు. సమగ్ర శిక్ష, ఎఫ్ఏవో శ్రీనివాస్ మాట్లాడుతూ... పీఎఫ్ఎంఎస్ లో ఉన్న సందేహాలను నివృత్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల స్ట్రాంగ్ టీచర్లు, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## అమ్మ, ఆదర్శ పాఠశాల కమిటీలు

# పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని, తద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా వీవో, ఏపీపీఎం సభ్యులకు లేఖ ద్వారా తెలియజేసిన అంశాలు. అన్ని యాజమాన్యాల పాఠశాలలకు వచ్చే విద్యార్థులందరూ యుడైస్ ప్లస్ పోర్టల్ లో నమోదు చేయబడాలని, వారికి సంబంధించిన వివరాలన్నీ యుడైస్ ప్లస్ పోర్టల్ లో ఎటువంటి తప్పులు లేకుండా నమోదయ్యేలా చూడాలని తెలియజేశారు. ప్రతి విద్యార్థికి అపార్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) కార్డుని జనరేట్ చేయాలని, దీని ద్వారా విద్యార్థికి సంబంధించిన సమస్త సమాచారం డిజిటల్ లాకర్లో పొందుపరచబడి, భవిష్యత్తులో విద్యార్థి అపార్ ఐడి ఎంటర్ చేయగానే విద్యార్థి సమాచారం మొత్తం తెలుసుకునే వెసులుబాటు కలగనున్నదని అన్నారు. నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ 2020 ద్వారా అపార్ ఐడి విద్యార్థులందరికీ తప్పనిసరి అని తెలియజేయడమైనది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి, విద్యార్థులకు అందించిన రెండు జతల యూనిఫామ్ వివరాలను స్కూల్ ఎడ్యుకేషన్ పోర్టల్ లో నమోదు చేయాలని, ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిక్లరేషన్ లను సమర్పించాలన్నారు. ప్రతినెల మూడవ శనివారం పాఠశాలలో నిర్వహిస్తున్న పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ యొక్క వివరాలను అదేరోజు స్కూల్ ఎడ్యుకేషన్ పోర్టల్ లో నమోదు చేసేలా చూడాలన్నారు. ప్రశస్త్ యాప్ ద్వారా అన్ని పాఠశాలలోని విద్యార్థులకు అసెస్మెంట్ ను నిర్వహించి దివ్యాంగ పిల్లలను గుర్తించి, వారికి అవసరమైన సదుపాయాలను కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు విద్యాంజలి 2.0 లో రిజిస్టర్ అయ్యేలా చూడాలన్నారు. పాఠశాల శానిటేషన్ కు సంబంధించి తితిశిది లకు మంజూరైన నిధులను, పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రతకు, అవసరమైన శానిటేషన్ కిట్ లను కొనుగోలు చేసి, పాఠశాలలోని మొక్కలను పరిరక్షించేలా చూడాలన్నారు. పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకమునకు అవసరమైన కోడిగుడ్ల సరఫరాను స్వయం సహాయక బృందాలకు అప్పగించేందుకు సిద్ధం చేసిన ప్రణాళికను అమలయ్యేలా చూడాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## .. షెడ్యూల్డ్ కులాల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లను పెంచాలి



చంద్రుగొండ ప్రభాతవార్త . అశ్వరావుపేట నియోజకవర్గం మాల మహానాడు ఉపాధ్యక్షులు దాసరి రామారావు. చంద్రుగొండ మండలం నుంచి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ గారికి రిప్రజెంటేషన్ గురువారం ఖమ్మం కలెక్టరేట్లో ఇవ్వడం జరిగింది.. భారత రాజ్యాంగం ఆర్టికల్ 341 ను కొనసాగించాలని, పెరిగిన షెడ్యూల్ కులాల జనాభా కు అనుగుణంగా రిజర్వేషన్ల సంఖ్య పెంచాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల షెడ్యూల్ కులాలకు వచ్చే నష్టం, స్పష్టమైన భూ సంస్కరణ చేపట్టాలని, 30 సంవత్సరాల మాల, మాదిగ వర్గీకరణ వైరుధ్యాలను ప్రభుత్వాలు పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలోని మాల మహానాడు చంద్రుగొండ మండల నాయకులు తలారి నాగరాజ్, అంబేద్కర్ యూత్‌సభ్యులుఇల్లంగి. బాలకృష్ణభేతి. వంశీకృష్ణ పాల్గొన్నారు..

## మండల వ్యాప్తంగా 134 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు



చంద్రుగొండ ప్రభాతవార్త మండల వ్యాప్తంగా ఉన్న 14 పంచాయతీల్లో 134 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో బయ్యారపు అశోక్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో స్థానిక సంస్థల పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, అభ్యంతరాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రుగొండ మండలంలోని 14 గ్రామపంచాయతీలో 134 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని. వాటిని పంచాయతీ కార్యాలయాల్లో డ్రాఫ్టింగ్, పబ్లిషింగ్, చేశామన్నారు వాటిపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తెలియజేయాలని కోరారు

రాజకీయ పార్టీల నాయకులు తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని తెల్పి చెప్పారన్నారు. దీంతో పోలింగ్ కేంద్రాలపై ఎలాంటి అభ్యంతరాలు రాలేదని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహమ్మద్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, బీజేపి మండల అధ్యక్షుడు బోగి కృష్ణయ్య, టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి పెద్దిని వేణు, నాయకులు ఐలూరి రామిరెడ్డి, గుగులోతు శ్రీనివాస్ నాయక్, రాంబాబు, సుజాత, కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ సర్వే పూర్తి చేయాలి

**- ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలి**

**- సమీక్షించిన జిల్లా కలెక్టర్ పాటిల్**

*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, నూతన డైట్ మెనూ పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాల పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనలతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తు నమోదు చేపట్టాలని, నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. దరఖాస్తుదారులు ఒకవేళ నివసిస్తూ ఉండి వారికి వేరొక ప్రదేశంలో స్థలం ఉన్నచో అటువంటి దరఖాస్తులను తీసుకొని వివరణలో తగిన వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తులు యాప్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా మండల మరియు గ్రామస్థాయిలో ఎన్ని దరఖాస్తులు ఉన్నవి నివేదికలు తయారు చేసుకొని ఎక్కువ దరఖాస్తులు ఉన్నచోట సర్వేకు



అదనపు సిబ్బందిని కేటాయించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం మరియు కొత్తగూడెం ఆర్డీవోలు ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణం కోసం స్థలం గుర్తించి త్వరితగతిన మోడల్ హౌస్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 15,16 తేదీలలో గ్రూప్ టు పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ 3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ 4 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (13465) మంది అభ్యర్థులు (38) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు (38), డిపార్ట్మెంటల్ అధికారులు (38), అబ్జర్వర్ లు (40), ఫ్లయింగ్ స్క్వాడ్ లు (12), బయోమెట్రిక్ అధికారులు (43), ఐడెంటిఫికేషన్ అధికారులు (134), ఆరు రూట్లలో ఆరుగురు లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు పంచాయతీ అధికారులు తమ పరిధి లోని హాస్టల్స్ ఆశ్రమ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు అన్ని రకాల పాఠశాలలో పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. 40 డైట్ చార్జీలు పెంచినందున పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతుందని దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం జరగాలని, ఆ రోజు విద్యార్థులకు స్పెషల్ ఆహారం అందించాలని, ప్రతి విద్యా సంస్థలు మెన్యు కు సంబంధించి వివరాల ఫ్లెక్సీ ప్రచురణ చేయాలని అన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## డీవైజీఎంను సన్మానించిన ఐఎన్‌టీయూసీ నాయకులు



*రుద్రంపూర్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియాలోని ఏరియా స్టోర్స్ లో డివైజీఎంగా చార్జ్ తీసుకున్న ఐ.వి.ఎస్.బి. లక్ష్మణమూర్తిను ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టీయూసీ నాయకులు ఏరియా స్టోర్స్ నందు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతించడం జరిగింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ.. స్టోర్స్ లో పనిచేయు చున్న ఉద్యోగులకు ఐఎన్టీయూసీ యూనియ న్ కు సహాయ సహకారాలు అందించాలని, అలాగే సేఫ్టీ కి సంబంధించిన పరికరాలు అందరికీ ఇన్ టైంలో అందేలా చూడాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా కోరారు, ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఏరియా స్టోర్స్ పిట్ సెక్రటరీ కే. నటరాజ్ అసిస్టెంట్ సెక్రటరీలు శంభు కృష్ణారావు, కందుల నాగేశ్వరరావు, నాయకులు లకావత్ వెంకటేశ్వర్లు బానోతు సురేష్ బాబు, పడాల కృష్ణ, రాజ్ మహమ్మద్, కె.వి సుబ్రహ్మణ్యం, బొజ్జ నాయక్, గవిని నాగరాజు, రాజేష్, రామేశ్వరరావు, స్టోర్స్ స్టాఫ్ మరియు మిత్రులు శ్రేయోభిలాషులు డిఎల్ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టం పట్ల అవగాహన కల్పించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**

*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*

విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న అన్ని కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు



మాన్పించాలన్నారు. కళాశాలలో మరియు నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాలలో డ్రగ్స్, గంజాయి వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు మరియు వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఒత్తిడికి గురయ్యే విద్యార్థులలో ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకు భయాన్ని పోగొట్టేందుకు మరియు ఇతర మానసిక ఒత్తిడిలకు గురి అయ్యే విద్యార్థులకు



ప్రత్యేకంగా14416 టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టెలి మానస్ కు కాల్ చేస్తే నిపుణులైన మానసిక వైద్యులు ఉచిత కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఏ ఆర్ డి.ఎస్.పి సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి మరియు డ్రైన్ మేనేజ్మెంట్ అధికారి ఆదేశమ్, అన్ని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్స్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశుభ్ర, నాణ్యమైన భోజనం అందించాలి

*- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్*





*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*

వెనుకబడిన తరగతుల వసతిగృహ విద్యార్థిని, విద్యార్థులకు పరిశుభ్ర, నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం వారు ప్రస్తుతం అమలు చేస్తున్న మెనును సవరించి 40 శాతము పెంచి ఉత్తర్వులు జారి చేశారు. దీనిలో భాగంగా జిల్లాలోని బి.సి. సంక్షేమ వసతిగృహాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు పెరిగిన డైట్ చార్జీల ప్రకారం మెనును నాణ్యమైన భోజనం అందించేదుకు ప్రత్యేక చర్యలలో భాగంగా జిల్లాలోని (27) బి.సి. వసతిగృహ సంక్షేమాధికారులు మరియు బి.సి. వసతిగృహముల సిబ్బంది (67) మంది హాజరు అయినారు. బి.సి. వసతిగృహములలో ఆహారం కలుషితం కాకుండా ఉండేందుకు పాటించవలసిన నియమాలు త్రాగు నీరు, పరిశుభ్రమైన ఆహారం, కిచెన్ గార్డెన్లో మునగ, చింత, కరివేపాకు, పనస, వెలగ, ఉసిరి వెయాలని, కిచెన్ పరిశుభ్రత, ఆహార ధాన్యాల నిలువ, విద్యార్థులతో ఫుడ్ సేఫ్టీ కమిటీలు, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని, విద్యార్థులకు కౌంట్ డౌన్ చార్ట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు సమయ నిర్దేశ్యము చేయాలని గత సంవత్సరము 2023-2024లో 96 శాతం ఉత్తీర్ణత సాధించారని 2024-2025 విద్యాసంవత్సరములో మేరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని విద్యార్థులకు, సబ్జెక్ట్ వారీగా ట్యూటర్స్ మైలకువలు కలిగి ఉత్తీర్ణత సాధించుటకు కృషి చేయాలని గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి.పాటిల్, తెలియజేసినారు, జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించామని, విద్యార్థులకు కావలసిన స్పోర్ట్స్ మెటీరియల్ అందిస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి శ్రీమతి ఇ. ఇందిర సిబ్బంది పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి ఎజె రమేష్ డిమాండ్**

*ములకలపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎజె రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం జరిగిన పంచాయతీ కార్మికుల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, జీవోనెంబర్ 51ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. జీవోనెంబర్ 51ని తీసుకు రావడంతో గ్రామ పంచాయతీ కార్మికులతో చేయలేని పనులు చేస్తూ కార్మికులు పిట్టల్లా రాలిపోతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. కార్మికుల పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్‌లో కార్మికులు పాలకులకు తగిన బుద్ధిచెప్తారని హెచ్చరించారు. పలు డిమాండ్లపై ఈనెల 17న తలపెట్టిన ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించ కుంటే ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డ రవి, మండల కన్వీనర్ నిమ్మల మధు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గంటా శ్రీనివాసరావు, అధ్యక్షులు చిక్కుల శ్రీను, సాయి రత్నం, రుక్మాధరావు, వగ్గెల దారయ్య, గుగులోత్ శంకర్, కోండ్రు శ్రీను, దరావత్ వెంకన్న, శనగాని శంకర్, వెలకం రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ప్రతినిధులపై దాడి అమానుషం

## మోహన్‌బాబును వెంటనే అరెస్టు చేయాలి



ఎర్రుపాలెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని జల్లేపల్లిలో మోహన్‌బాబు నివాసం వద్ద మంగళవారం మీడియా ప్రతినిధులపై మంచు కుటుంబం దాడి చేయటం అమానుషమని మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. బుధవారం ఎర్రుపాలెంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సమాజంలో ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తూ అనునిత్యం అవిశ్రాంతంగా సమాజం కోసం ప్రశ్నిస్తూ సమస్యలను ఎత్తిచూపు తూ నాలుగో స్తంభం అయిన మీడియాలో పనిచేస్తున్న ప్రతినిధులపై దాడిచేయటం అవివేకమని విమర్శించారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్‌బాబును వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాడిని ఖండించిన వారిలో కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పంబి సాంబశివరావు, దోమందుల సామేలు, బీజేపీ మండల ఇన్‌చార్జ్ నూతక్కి నర్సింహారావు, సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, ప్రెస్‌క్లబ్ సభ్యులున్నారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతుల అందజేత

ఎర్రుపాలెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:



మండలంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడాపోటీలకు సంబంధించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. బుధవారం ఎర్రుపాలెంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రీడల్లో ఎర్రుపాలెం మంచి పేరు తీసుకురావాలనరు. కష్టపడి పనిచేసిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. కబడ్డీ బాలుర విభాగంలో మొదటి బహుమతి బనిగండ్లపాడు, రెండో బహుమతి మీనవోలు, ఖోఖోలో మొదటి బహుమతి మీనవోలు, రెండో బహుమతి మామునూరు, వాలీబాల్‌లో మొదటి బహుమతి రేమిడిచర్ల, రెండో బహుమతి భీమవరం, కబడ్డీ బాలికల విభాగంలో మొదటి బహుమతి గురుకుల పాఠశాల, రెండో



బహుమతి మహాత్మాగాంధీ జ్యోతిరావ్‌పూలే ఎర్రుపాలెం, ఖోఖోలో మొదటి బహుమతి భీమవరం, రెండో బహుమతి ఎర్రుపాలెం, వాలీబాల్‌లో మొదటి బహుమతి ఎర్రుపాలెం, రెండో బహుమతి మామునూరు విద్యార్థులు సాధించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్, తహసీల్దార్ ఉషశారదా, ఎంపీవో గంధం శ్రీలక్ష్మి, ఎంఈవో బి.మురళీమోహన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవీఎస్.రాజు, టి.వెంకటేశ్వర్లు, నాయకులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, క్రీడల దాత యరమల పూర్ణచంద్రారెడ్డి, దేవరకొండ రాజీవ్‌గాంధీ, గూడేటి బాబూరావు, వ్యాయామ ఉపాధ్యాయులు మారబత్తుల జమలయ్య, సత్యనారాయణరెడ్డి, సాంబశివారెడ్డి, నాగేశ్వరరావు, అజీమ్, గోపిరెడ్డి, అశ్విత, పాతిమా, జహీరా, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులతో పంచాయితీ

### ఎన్నికల ఓటరు జాబితా పై సమీ క్ష



బోనకల్, ప్రభాతవార్త,,

రానున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులకు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రూరావత్ రమాదేవి మాట్లాడుతూ.. మండలంలోని పంచాయతీ పరిధిలో ఓటర్లు ఓటు వేసేందుకు ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల పైన అవగాహన కల్పించారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో తెలియజేయాలని సూచించారు. ఈ జాబితా పై మండలంలోని రాజకీయ పార్టీల నాయకులు తమకు సహకరించాలని ఆమె కోరారు. ఓటర్ల జాబితాను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, మండల పరిషత్ కార్యాలయంలో నోటీస్ బోర్డ్ లపై ఉంచడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వ్యాకరణ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, టిడిపి మండల నాయకులు మైనేని రవికుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య భద్రునాయక్, వైయస్సార్సీపీ మండల అధ్యక్షులు షేక్ మోలాలి, సిపిఎం నాయకులు మచ్చ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.


## ట్రాక్టర్ కింద పడి రైతు మృతి

ముదిగొండ ప్రభాతవార్త 12.



ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం గ్రామంలో ట్రాక్టర్ కింద పడి రైతు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కొత్త కిట్టయ్య వయసు 43 సంవత్సరాలు తన మిర్చి పొలం కూలీలను ఎక్కించుకొని రావడానికి గురువారం మధ్యాహ్నం సుమారు ఒకటిన్నర సమయంలో తన సొంత ట్రాక్టర్ వేసుకుని సలసముద్రమనే చెరువు కట్ట మీద పోతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ చెరువు కట్ట కిందకు పల్టీలు కొట్టిన సందర్భంలో ట్రాక్టర్ నడుపుతున్న కొత్త కిట్టయ్య కింద పడగా అదే ట్రాక్టర్ తన తల భాగంలో పడటంతో తనకు మరియు శరీర భాగాలకు తీవ్రంగా గాయాలు అయినాయి అక్కడ ఉన్న స్థానికులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మృతుని బయటకు తీయగా కొనఊపిరితో కొట్టుమిట్టాలాడుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు భార్య కొత్త కవిత ఫిర్యాదు మేరకు ముదిగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా ముదిగొండ సీఐ ఓ. మురళి, తెలిపారు.

## వసతిగృహాల్లో హెల్త్‌క్యాంపు



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్12 :

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఎంజీపీటీబీసీ(బాయ్స్), టీజీ టిడబ్ల్యుయూఆర్‌జేసీ(గర్ల్స్) హాస్టల్స్ నందు హెల్త్‌క్యాంపు నిర్వహించారు. విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, హెల్త్‌అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, సుమ, పీహెచ్‌ఎన్ సత్తెమ్మ, వైద్యసిబ్బంది విజయ్, భవానీ తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ప్రతిభ చాటిన భరత్ స్కూల్ విద్యార్థులు



మధిర ,డిసెంబర్12 ప్రభాతవార్త

మ్తధిర పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో నిర్వహించిన భగవద్గీత పోటీలలో భరత్ టెక్నో స్కూల్ విద్యార్థులు క్విజ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచారు. విద్యార్థులు చిన్మయి ప్రథమ బహుమతి ,భగవద్గీత శ్లోక పఠన పోటీలలో అన్విత తృతీయ బహుమతి సాధించారు.ఈ సందర్భంగా భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకటరెడ్డి ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమా, డీన్‌రవీందర్‌రెడ్డి, స్రవంతి, పాషా, అజీమ్, భవాని, శశికళ పాల్గొన్నారు.

## బయాలజీ సబ్జెక్టుపై టాలెంట్ టెస్ట్



మధిర డిసెంబర్ 12 ప్రభాతవార్త

ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బయాలజీ సబ్జెక్టులో పరిజ్ఞానం అవసరమని తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు ఎంఈఓ వై ప్రభాకర్ అన్నారు. గురువారం మధిర పట్టణంలోని టీవిఎం ఉన్నత పాఠశాలలో బయాలజీ ఫోరం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు బయాలజీ సబ్జెక్టు పై ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ ను నిర్వహించారు. పలు ఉన్నత పాఠశాలలో నుండి విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. సందర్భంగా తాసిల్దార్ ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి సబ్జెక్టు పై కింది తరగతుల నుండి అవగాహనతో కూడిన పరిజ్ఞానం అవసరమని అన్నారు. ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్య భవిష్యత్తుకు దోహదపడుతుందని అన్నారు. ప్రతిభ కనబరిచిన టీవీఎం పాఠశాలకు చెందిన సిహెచ్ సాయి గౌతమ్, ఎం.యశ్వంత్, ఒ.సంధ్యారాణి ( మహాదేవపురం) డి.యశ్వంత్‌లకు వారు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా బి. జ్ఞానేశ్వరాచారి, భట్టాచారి వ్యవహ రించగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బయాలజీ టాలెంట్ టెస్ట్ విజేతల వివరాలుఇంగ్లీష్ మీడి యం విభాగం...ప్రథమస్థానం టీవిఎంఉన్నత పాఠశాల మధిర, ద్వితీ య స్థానం టివియం ఉన్నత పాఠశాల మధిర. తెలుగు మీడియం విభాగం..

## జిట్ట బాలకృష్ణారెడ్డి విగ్రహా ఆవిష్కరణ జయప్రదం చేయండి

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా ఈనెల 14న తేదీన బీబీనగర్‌లో నిర్వహించే విగ్రహావిష్కరణకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ను విడుదల చేశారు, ఈ కార్యక్రమంలో సోమరం శంకర్, మద్దూరి జంగయ్య, చిలకమర్రి బసవయ్య కొమ్ము భానుచందర్ రాముడి నరేందర్ రెడ్డి, రామిరెడ్డి యాదిరెడ్డి, మైస గోని వెంకటేశం గౌడ్, బాలం రామకృష్ణ, చేరాల నిఖిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగ జేఏసీని నిర్వీర్యం చేస్తే చూస్తూ ఊరుకోం

- సమస్యలను పరిష్కరించే తెగువ నీలో లేదు
- నీ రాజకీయ లబ్ది కోసం, నీ స్వార్థం కోసం చూస్తున్నావ్
- ఖబడ్దార్ లచ్చిరెడ్డి...
- విలేఖరుల సమావేశంలో అమరనేని రామారావు



**కొత్తగూడెం, డిసెంబర్ 12 – ప్రభాతవార్త:** తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జేఏసీ (ఈజీఈజేఏసీ) స్థానిక సూర్య ప్యాలెస్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో జేఏసీ చైర్మన్ అమరానేని రామారావు మాట్లాడుతూ ... ఇప్పటికే రాష్ట్ర జేఏసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలిసి 54 డిమాండ్లతో కూడిన సమస్యలను చర్చించడం జరిగినది. వీటిపై వారు స్పందిస్తూ విడుతల వారీగా సమస్యలను పరిష్కరిస్తాం అని తెలిపారు. దానిపై రాష్ట్ర జేఏసీ పత్రికా సమావేశం ఏర్పాటు చేసి యావత్ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి ఆ సమావేశం వివారాలను ఇదివరకే తెలియజేయడం జరిగింది. కానీ కొత్త బిచ్చగాడికి పొద్దేరుగదు అన్నట్లు గత ప్రభుత్వం ఉద్యోగ జేఏసీని నిర్వీర్యం చేస్తు ఉంటే ఆనాడు ప్రభుత్వంతో పోరాడాల్సింది పోయి భయపడి ఉద్యోగాన్నే వద్దనుకుని రాజీనామా చేసిన వెళ్ళిపోయిన వ్యక్తి ఈరోజుప్రభుత్వం మారగానే ప్రభుత్వంలో పెద్దలందరు నా సహోదరులే అని చెప్పి భయబ్రాంతులకు గురిచేసి కొంతమంది ఉద్యోగస్తులను జేఏసీ పేరుతో, స్వయం ప్రకటిత సంఘాల పేరుతో ఆకర్శించే ప్రయత్నం చేస్తున్న లచ్చిరెడ్డి గతాన్ని గుర్తెరిగి ప్రవర్తిస్తే బాగుంటుందని హితవు పలికారు. నీకు ఏ అధికారముందని వీఆర్‌వోలను వెనక్కి తీసుకొస్తానని, రెవెన్యూ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేస్తానని చెప్తున్నావో వారికి స్పష్టతనివ్వాలని, రాష్ట్రంలో ఉద్యోగస్తుల సమస్యలు ముఖ్యమైనవి 54 ఉండగా అందులో ఏది సమస్య కానట్టు కేవలం ఉద్యోగస్తులను గందరగోళం చేయడమే ముఖ్యమైన ఎజెండా పెట్టుకొని నీ రాజకీయ లబ్ది కోసం, నీ స్వార్థం కోసం కాంట్రాక్ట్, ఔట్సోసింగ్ ఉద్యోగులను నీ అబద్ధాలతో లొంగతీసుకోవడం సమంజసం కాదు. వారి జీవితాలతో చెలగాటం ఆడటం ఏ మాత్రం నీకు తగదు అని, సమస్యలను పరిష్కరించే తెగువ నీలో లేదు అని హెచ్చరించారు. కన్వీనర్ సంఘం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వద్దకు సమస్యలను తీసుకెళ్ళేది నిబద్ధత కలిగిన నాయకులు మారం జగదేశ్వర్, ఏలూరి శ్రీనివాస్‌లచే ఏర్పడిన టీజీఈజేఏసీ మాత్రమే కానీ ఇటువంటి స్వయం ప్రకటిత నాయకత్వంకి ఎప్పటికి ఉద్యోగుల సమస్యల పై చిత్తశుద్ధితో ఉండరని ఉద్యోగస్తులు అర్ధంచేసుకోవాలని అన్నారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ కార్యదర్శి దొడ్డా పుల్లయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగినదే ముల్కి నినాదం నుంచిఅటువంటిది చోళ్లుల కాలంనుంచి ఉన్న రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేయడం మూలంగా గ్రామాలలో విజిలెన్స్ వ్యవస్థ లేకుండా పోయింది అందువల్లనే వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ పై జరిగిన దాడే నిదర్శనం. అలా కాకుండా ఉండటానికి ప్రస్తుత ప్రభుత్వం చేపట్టబోయే నూతన రెవిన్యూ సంస్కారణాలను స్వాగతిస్తున్నాం అని తెలిపారు. అలాగే రెవెన్యూ శాఖలో ఉన్న ఖాళీలను వెంటనే పదోన్నతులు కల్పించి భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వీరఎస్ తీసుకొని ప్రభుత్వం మారగానే ఉద్యోగం కావాలని వచ్చిన ఒక అధికారి ప్రభుత్వ గుర్తింపు లేని ఉద్యోగులతో ఒక జేఏసీని ప్రకటించి ఉద్యోగస్తులను అయోమయానికి గురించేస్తున్నారు. ఆయనే ప్రభుత్వం అన్నట్టు వ్యవహరించడం తగదని, ఉదోగుల ప్రేమతో ఆధరాభిమానాలతో క్షేత్ర స్థాయిలో గెలిచి ముందుకెళ్లాలని హితావు పలికారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి కంచర్ల సాయి భార్గవ్ చైతన్య, టీజీవో జిల్లా కార్యదర్శి మహేష్, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, టీఆర్ఈఎస్‌ఏ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, పీఆర్‌టీయూ జిల్లా బాధ్యులు జహంగీర్ షరీఫ్, ఎస్‌టీయూ బాధ్యులు మంగీలాల్, జీటీఏ బాధ్యులు లాల్సింగ్, ఎంపీవోల సంఘం బాధ్యులు శ్రీనివాస్, మునిసిపల్ సంఘ బాధ్యులు అశోక్ చౌహన్, సీపీఎస్ యూనియన్ సంఘ బాధ్యులు తుక్కాని శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం బాధ్యులు వంశీకృష్ణ, జూనియర్ అధ్యాపకుల సంఘం బాధ్యులు బండి వెంకటేశ్వర్లు, పంచాయత్ రాజ్ యూనియన్ బాధ్యులు నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. నాలుగవతరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పాషా, డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు వనమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహంలో పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పన

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఆహారం నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దు
- వసతి గృహంలో అత్యవసర మరమ్మతు పనుల ప్రతిపాదనలు తయారు చేయాలి
- బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**ఖమ్మం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



వసతి గృహంలో ఉండి చదివే పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం నయా బజార్ లోని వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో ఉన్న స్టోర్ రూమ్, డార్మెటరీ లను కలెక్టర్ పరిశీలించారు. హస్టల్ కు వస్తున్న గుడ్లు, ఇతర సరకుల నాణ్యత, విద్యార్థులకు అందిస్తున్న డైట్ మెనూ, బెడ్స్ సౌకర్యం, తదితర వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహానికి ఉన్న అత్యవసర అంశాలపై నివేదిక అందించాలని వసతి గృహ వార్డెన్ సైదులు కు సూచించారు. 10 రోజులలో పూర్తి చేసే మరమ్మత్తులు, దోమల తెర, పెయింటింగ్ మొదలగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. వసతి గృహంలోని విద్యార్థులకు అవసరమైన బ్లాంకెట్, ఇతర పరికరాలు వెంటనే అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిల్లలకు అందించే ఆహారంలో నాణ్యత లోపాలు ఎవైనా ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది ఉండదని, వసతి గృహానికి వస్తున్న బియ్యం నాణ్యత అంశంలోనూ రాజీ పడవద్దని, నాణ్యమైన సరుకులు, బియ్యాన్ని మాత్రమే ఆమోదించి వాటిని వినియోగించి పిల్లలకు ఆహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహంలోని విద్యార్థులకు బంకర్ బెడ్స్ అందించేందుకు టెండర్లు పిలవాలని, వెంటనే పిల్లలకు బ్లాంకెట్ లు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## సమితిసింగారంలో ఓటర్లకు అనుకూలంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయాలి

- మణుగూరు ఎంపీడీవోకు రాజకీయపార్టీల వినతి



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్12 :** సమితిసింగారం గ్రామపంచాయతీలోని 16వార్డుల పరిధిలో ఉన్న ఓటర్లకు అనుకూలంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయాలని కోరుతూ మణుగూరు మండల రాజకీయపార్టీల నాయకులు గురువారం స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.. డీపీవోకు తెలియపరిచి పరిష్కారం కోసం కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, సీపీఐ నియోజకవర్గ కన్వీనర్ సరెడ్డిపుల్లారెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, కొడిశాల రాములు, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టికృషితోనే లక్ష్యసాధన సాధ్యం

- మణుగూరు ఏరియా మల్టీడిపార్ట్‌మెంట్ కన్వీనర్ టి.లక్ష్మిపతిగౌడ్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్12 :** సమిష్టికృషితోనే లక్ష్యసాదన సాధ్యమని, ప్రతిఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తికే పాటుపడాలని ఏరియా మల్టీడిపార్ట్‌మెంట్ బృందం కన్వీనర్ టి.లక్ష్మిపతిగౌడ్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా ఎంఎన్‌జీఓసీ నందు నిర్వహించిన ఏరియా మల్టీడిపార్ట్‌మెంట్ సమావేశంలో భాగంగా నిర్వహించిన మన సంస్థ, మన గని, మన బాధ్యత అనే సదస్సులో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేస్తూ వినియోగదారులకు అందజేయాలన్నారు.



ప్రతిఒక్కరు సంస్థ నిర్ధేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైక్యంగా, సమర్థవంతంగా పనిచేసి సాధించాలన్నారు. ఈ నెల 16వరకు మల్టీడిపార్ట్‌మెంట్ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, అన్ని ఏరియాలలో సదస్సులు ఉంటాయన్నారు. నిజాయితీతో సంస్థ అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. సింగరేణి సంస్థను రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడుతూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఆదర్శంగా నిలుపుదామన్నారు. ఇందుకు సింగరేణి ఉద్యోగులందరూ అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. 2024-25 వార్షిక ఉత్పత్తి లక్ష్యం 72మిలియన్ టన్నులను సమిష్టి కృషితో సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఎంఎన్‌జీఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాసాచారి, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, మణుగూరు ఓసీ మేనేజర్ రాజేశ్వరరావు, సేఫ్టీ ఆఫీసర్ భాస్కరావు, ఎస్ఈ శ్రీనివాస్, డీవైపీఎం పిబి.అవినాష్, అడిషనల్ మేనేజర్ నవీన్, మేనేజ్మెంట్ ట్రైనీ పర్సనల్ సాయిశ్వేత, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సాయిప్రకాష్‌చారి, గొప్ప సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులు ఇంటి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

**కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి**

**నగరంలోనే అత్యంత విలువైన ప్రాంతంగా రఘునాథపాలెం మండలం అభివృద్ధి**

**రైల్వే మూడవ లైన్ ఏర్పాటుతో భూములు కోల్పోయిన వారికి రఘునాథపాలెం మండలం వెంకటాయపాలెంలో ఇళ్ల పట్టాలను అందించిన మంత్రి**



రఘునాథపాలెం డిసెంబర్ 12 ప్రభాతవార్త

రైల్వే మూడవ లైన్ క్రింద ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులు, వారికి కేటాయించిన ఇండ్ల స్థలాలలో ఇంటి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, వారికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రైల్వే మూడవ లైన్ ఏర్పాటుతో భూములు కోల్పోయిన వారికి గురువారంమంత్రి, రఘునాథపాలెం మండలంవెంకటాయపాలెంలో ఇళ్ల పట్టాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,...రైల్వే 3వ లైన్ క్రింద పూర్తిగా ఇండ్లను కోల్పోయిన 58 మందికి వెంకటాయపాలెంలో 75 గజాల చొప్పున ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని, వీరికి పట్టాలతో పాటు ఇంటి విలువ పరిహారం కూడా అందించామని అన్నారు. నిర్వాసితులు ప్రభుత్వం అందించిన ఇంటి పట్టాలతో ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని, వీరికి అవసరమైన త్రాగు నీటి సరఫరా, డ్రైనేజ్, విద్యుత్తు మొదలగు మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలుతీసుకుంటామని అన్నారు. అమరావతి వెళ్ళే జాతీయ రోడ్డు, సర్వీస్ రోడ్డు ఈ ప్రాంతంలో వస్తాయని, ఇక్కడ భూములకు మంచి ధరలు పెరుగుతాయని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలు సమీపంలోనే నిర్మాణం అవుతున్నాయని, మీ పిల్లలు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించిన పరిహారం సద్వినియోగం చేసుకుంటూ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని, ఇక్కడ సమీపంలోనే కలెక్టరేట్ ఉన్నదని, వైద్య కళాశాల, ఆసుపత్రి వస్తాయని, ఈ ప్రాంతం చాలా విలువ కలిగిన ప్రాంతం అవుతుందని అన్నారు.

ఖమ్మం నగరంలోని నిరుపేదలకు ఇండ్లు ఇచ్చే బాధ్యత, రోడ్డు వెడల్పు వంటి కార్యక్రమాల్లో ఇళ్లను కోల్పోయే వారికి సైతం నగరం చుట్టూ మంచి స్థలాల్లో చూసి ఇంటి పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ కార్పొరేటర్లు తోట రాములు, కమర్తపు మురళీ, రఘునాథపాలెం మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యుఆర్‌జెసి కళాశాలను తనిఖీ చేసిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 12, ప్రభాత వార్త

యు ఆర్ జె సి ప్రిన్సిపాల్ , ఫ్యాకల్టీలు, గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించి నూతనంగా ప్రవేశపెట్టిన మెనూతోపాటు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి ఇంటర్మీడియట్ పిల్లలందరూ అత్యుత్తమ గ్రేడ్ లో పాస్ అయ్యేలా శ్రద్ధ చూపాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం రాత్రి తిరుమలయపాలెం మండలంలోని యు ఆర్ జె సి కళాశాలను ఆయన తనిఖీ చేశారు. కళాశాలలోని వంటగది, స్టోర్ రూమ్, బియ్యం, కూరగాయలను ఆయన పరిశీలించారు. అనంతరం తరగతి గదిలో ఇంటర్మీడియట్ విద్యార్థుల బోధన నైపుణ్యాలను ఆయన ఒక్కొక్కరిని పిలిచి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత ఇన్స్టిట్యూషన్లలో డీ గ్రేడ్ పిల్లలను గుర్తించి వారికి సపరేట్గా ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీలు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారు పాసయ్యేలా వారికి ప్రోత్సహించాలని,ఫ్యాకల్టీలు యూనిట్ టెస్ట్ పేపర్లు కరెక్షన్ చేసిన తర్వాత పిల్లల పరీక్షలు రాసిన విధానము గురించి పిల్లలకు తెలియజేసి వారు పరీక్షలు బాగా రాసేలా చూడాలని, తిరిగి పిల్లలకు పేపర్లు అందించిన తర్వాత వారి యొక్క ఫీడ్బ్యాక్ తప్పనిసరిగా తీసుకోవాలని, గిరిజన పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారం అందించాలని అన్నారు. తాజాగా ఉన్న సామాన్లు కూరగాయలు మాత్రమే తీసుకొని పిల్లలకు వంట చేసిన ఆహార పదార్థాలను ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు ప్రిన్సిపల్, డిప్యూటీ ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీలు ప్రతిరోజు ఇద్దరు చొప్పున భోజనాలు చేసిన తర్వాతనే విద్యార్థులకు పెట్టాలని, తప్పనిసరిగా పిల్లలకు వండిన ఆహార పదార్థాలను ప్రిన్సిపాల్,వార్డెన్, తనిఖీ చేయాలని అన్నారు.





ప్రతిరోజు వంటగది, పరిసరాలు శుభ్రంగా ఉండాలని, వంట సామాన్లు జిడ్డు లేకుండా సిబ్బందితో కడిగించాలని, పిల్లలకు ఆహారం సరఫరా చేసే సిబ్బంది తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, హెడ్ క్యాప్, మాస్కులు ధరించాలని, పిల్లలు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని, సాయంత్రం స్టడీ అవర్స్ కు తప్పనిసరిగా ముగ్గురు ఫ్యాకల్టీలు చదివిస్తూ పిల్లలు చదువుతున్నది లేనిది గమనిస్తూ ఉండి పిల్లలకు చదివించాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్యం, చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నందున ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడవలసిన బాధ్యత ప్రిన్సిపాల్, వార్డెన్ లపై ఉందని, పిల్లలు ఎవరు బయటి తినుబండారాలు తీసుకురాకుండా చూడాలని, తల్లిదండ్రులు పిల్లలకు తీసుకు వచ్చే ఆహార పదార్థాలు తప్పనిసరిగా ప్రత్యేక రికార్డులో నమోదు చేయాలని, పిల్లలు దాచుకొని తినకుండా రాత్రివేళ పనిచేసే డ్యూటీ ఫ్యాకల్టీలు గమనిస్తూ ఉండాలని అన్నారు. ప్రతి ఇన్స్టిట్యూషన్లో జీసీసీ వారు సరఫరా చేసే ఆహార పదార్థాలను ప్రిన్సిపాల్ ఫుడ్ కమిటీ పిల్లలు చెక్ చేస్తూ ఉండాలని అన్నారు. అలాగే ఇంటర్మీడియట్ చదివే విద్యార్థిని విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని ఐఐటి, ఎన్ఐటి, ఐఐఐటి, గేట్, నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉండాలని, ఎంట్రన్స్ రాసే గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు ప్రత్యేక తరగతులతో పాటు ప్రాక్టికల్స్ మరియు ఆన్లైన్ తరగతులలో అటెండ్ అయ్యేలా చూడాలని, వారం వారం టెస్టులు నిర్వహించేలా చూడవలసిన బాధ్యత ప్రిన్సిపాల్ పై ఉందని అన్నారు. అలాగే 15 రోజులకు ఒకసారి మంచినీటి ట్యాంకులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పిల్లలకు ఎప్పటికప్పుడు వేడివేడి ఆహారాన్ని వడ్డించాలని, నిలువ ఉన్న ఆహారాన్ని పిల్లల దరికి చేరకుండా చూడాలని పిల్లలు విద్యుత్ విషయంలో, లేబరేటరీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటిస్తూ మత్తు పదార్థాలు డ్రగ్స్ ఆరోగ్యానికి హాని కలిగించే గుట్కా పాన్ మసాలా వంటి పదార్థాలకు దూరంగా ఉండేలా చూడాలని అన్నారు. మరియుగిరిజన పిల్లల భవిష్యత్తు కోసం మనం పని చేస్తున్నామని, పిల్లలు ఎవరైనా తప్పిపోతే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకొని రావాలని, ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. ప్రిన్సిపాల్ వార్డెన్ స్థానికంగా ఉండాలని, పిల్లలకు సక్రమంగా విద్యాబుద్ధులు నేర్పించి విద్యాభివృద్ధికి సహకరించి,ఇంటర్మీడియట్లో మంచి రిజల్ట్ వచ్చేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రావు, డిప్యూటీ వార్డెన్ బాబు, ఫ్యాకల్టీలు, విద్యార్థులు తదితరులు




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## వైభవంగా తిరుపతమ్మ, గోపయ్య దంపతుల కళ్యాణ మహోత్సవం

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త:

పెనుగంచిప్రోలు దేవస్థానం వారు తిరుపతమ్మ గోపయ్య విగ్రహాలను రథంపై పురోహితుల ద్వారా పంపించారని గాంధీ చౌక్ శ్రీ షిరిడి సాయిబాబా మందిర్ ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు . ఘనంగా స్వాగతం పలుకుతూ ఊరేగింపుతో మొదటిసారిగా గాంధీ చౌక్ శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో కి తీసుకొని వచ్చి అంగరంగ వైభవంగా కళ్యాణం చేయడం జరిగిందని అన్నారు . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణని తిలకించారని తెలిపారు . అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .

## సుప్రీం కోర్టు ఆదేశాలమేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చెయ్యండి

**ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్.షమీమ్ అక్తర్‌కు వినతి**

ఖమ్మం డిసెంబర్ 12 ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ అమలు చెయ్యడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్.షమీమ్ అక్తర్ కు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో జాంబవ వారసులం గ్రూపు సభ్యులు వినతిపత్రం అందజేశారు. మాదిగ మాదిగ ఉపకులాలు ఎస్సీ వర్గీకరణ లేకపోవటం వలన తీవ్రంగా నష్టపోతున్న విషయాన్ని ప్రస్తుత డీఈద్ నోటిఫికేషన్ 2024 ద్వారా ఖమ్మం జిల్లాలో మాదిగ,మాదిగ ఉపకులాలు ఏ విదంగా నష్టపోయాయో పూర్తి ఆధారాలతో సహ చూపించి వినతి పత్రం అందజేశారు. ఎస్సీలను వర్గీకరించటం వలన మాదిగలు, మాదిగ ఉపకులాలకు విద్యా, ఉద్యోగ, సంక్షేమ రాజకీయ రంగాలలో ప్రయోజనం కలుగుతుందని సామాజిక ఉద్యమ నాయకుడు ఆరెంపల అంబేద్కర్ వివరించారు . తక్షణమే జనాభా దామాషా ప్రకారం ఎస్సీలను ఏ,బి,సి,డీ లుగా వర్గీకరించి తద్వారా మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాంబవ వారసులం గ్రూపు సభ్యులు పేరెల్లి శ్రీను, మరికంటి కన్నారావు, కేదాస్ కృష్ణ, పెనుగూరి కోటేశ్వరరావు, పల్లెపోగు కృష్ణ, కోటపర్తి తిరుపతిరావు, మార్కపుడి నాగభూషణం, కోట జగదీష్, ఇనపనూరి పుల్లయ్య, తొళ్ల శ్రీను, బాలమర్తి కోటేష్, లంజపల్లి వెంకటేశ్వర్లు, ఎడెల్లి భిక్షం, లంజపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో పర్యటించిన అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్12 :*



మణుగూరు మండలంలో గురువారం తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావులు పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఫీల్డ్‌సర్వే నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలనలో వచ్చిన ధరఖాస్తుల సర్వేను పూర్తిచేసి యాప్‌లో నమోదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఎంపీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కొండాపురం మైన్‌ను సందర్శించిన ఐఎన్‌టీయూసీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్12 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం అండర్‌గ్రౌడ్ మైన్‌ను గురువారం ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సి.త్యాగరాజన్, ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజులు సందర్శించి అండర్‌గ్రౌడ్ గనిలో వస్తున్న నీటిని పరిశీలించారు. యాజమాన్యం త్వరగా నీటిని బయటికి పంపి బొగ్గు ఉత్పత్తిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు బానోత్ కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరి కలిసిన మణి

*భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరి రామచంద్రారెడ్డిని భద్రాచలం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరి మణికంఠ (మణి) గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి మెమోంటో, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులను సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రామచంద్రారెడ్డి మణికి సూచించారు. ఏమైనా సలహా, సూచనలు, సహాయం కావాలన్న నేరుగా సంప్రదించవచ్చునని తెలియజేశారు.

## కందిరీగల దాడిలో వృద్ధురాలికి గాయాలు

*పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 12.*

కందిరీగల దాడిలో వృద్ధురాలికి గాయాలైన ఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. జగ్గారం గ్రామానికి చెందిన లక్ష్మీ అనే వృద్ధురాలు ఇంటి ముందు ఉండగా ఆకస్మాత్తగా కందిరిగల గుంపు తనపై దాడిచేయగా ముఖం, శరీర భాగాలపై గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే వృద్దురాలిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పినపాక తరలించారు. వైద్యురాలు దుర్గా భవాని మెరుగైన వైద్యం అందించారు.

## విద్యార్థినిలకు మెనో ప్రకారం భోజనం అందించాలి

*పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 12.*



మండల పరిధిలోని ఇలాపురంలో గల కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను మండల విద్యాశాఖ నాగయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు,భోజన వసతిపై విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, స్టోర్ రూం ను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో పలు రికార్డులను, పాఠ్యాంశాల బోధన తీరును పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ,మెరుగైన ఫలితాలను సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే

*అశ్వాపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త.*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఎంపీడీవో గంట వరప్రసాద్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. అశ్వాపురం మేజర్ పంచాయతీ పరిధిలోని చిన్న తండా గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు ఇంటింటి సర్వేని ప్రారంభించారు. సర్వేలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఆధారాలు సేకరించి ప్రత్యేక యాప్ లో పొందు పరుస్తున్నారు.ఈ సర్వే కోసం ప్రతి 500 మందికి ఒక సర్వేయర్ని నియమించాలని ప్రభుత్వం సూచించింది. ఈ సర్వేయర్లు ప్రజల నుండి సమాచారాన్ని స్వీకరించి అవసరమైన వివరాలను ప్రభుత్వానికి అందజేస్తారు. ఈ సర్వే డిసెంబర్ నెల ఆఖరి లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది ఈ కార్యక్రమంలో అశ్వాపురం పంచాయతీ సెక్రెటరీ మల్లేశం,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొల్లపల్లి నరేష్ కుమార్, కోలా శశికాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ జర్పుల లక్ష్మణ్, పంచాయతీ సిబ్బంది గద్దల శివకృష్ణ, నల్లగట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ ఎన్నికలపై పలు పార్టీల నాయకులతో అధికారులు సమావేశం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఈదయ్య అధ్యక్షతన గ్రామ పంచాయతీ ఎన్నికలు -2024 సందర్భంగా డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్స్ పబ్లికేషన్స్ పై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూర్పారబట్టే యంత్రాలు పెంచాలి

*అశ్వాపురం, ప్రభాతవార్త, డిసెంబర్ 12,*




నెల్లిపాక రెవెన్యూ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తూర్పారబట్టే యంత్రాల సంఖ్య పెంచాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మొండికుంట, మల్లెల మడుగు, రామచంద్రపురం నెల్లిపాక బంజర కొనుగోలు కేంద్రాలలో ఒకే యంత్రం అందుబాటులో ఉండటం వల్ల, రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, 20 రోజులకు పైగా ఎదురుచూసినా ధాన్యం తూర్పార పట్టేందుకు అవకాశం రావడం లేదని, కేంద్రాల్లో అదనపు యంత్రాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం మల్లెల మడుగు గ్రామశాఖ కార్యదర్శి దండి రాములు, నాయకులు బొమ్మ రాత రామయ్య , బొడ్డు రాములు, తునికే సుధాకర్ రెడ్డి, పగడాల అశోక్ రెడ్డి, గొడుగు వెంకన్న,తూము వెంకన్న, స్వర్గం వీర రాఘవులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన

*బూర్గంపహాడ్ ,డిసెంబర్ 12,ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయం కొరకు నూతన భవనం నిర్మాణానికి తాసిల్దార్ ముజాహిద్ ఎంపీడీవో జమలారెడ్డి గురువారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధి పథకంలో 20 లక్షలు నిధులు మంజూరు అయినాయి అని వారు తెలిపారు. గ్రామంలో దగ్గరలో ప్రభుత్వ భూమి లేకపోవడంతో భవన నిర్మాణం చేపట్టకుండా నిలిచిపోయిందని తెలిపారు. 2018 సంవత్సరంలో సోంపల్లి పాఠశాలకు దగ్గరలో ఉన్న స్థలాన్ని గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు విరాళాల ద్వారా సేకరించిన నగదుతో 23 కుంటల భూమిని కొనుగోలు చేసిన స్థలాన్ని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని వారు తెలిపారు. ఈభూమిలో కొంత స్థలాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం భవన నిర్మాణానికి ఇవ్వడానికి గ్రామస్తులు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ స్థలానికి రోడ్డు మార్గం లేకపోవడంతో నడిపింటి వెంకటేశ్వర్లు, గోనె జయమ్మను సంప్రదించి ఇరువురు వారి సొంత స్థలాల నుండి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావడంతో వారిని అభినందించారు. అనంతరం త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలలో భాగంగా సోంపల్లి పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్ ను పరిశీలించారు. అదేవిధంగా గతంలో నిర్వహించిన ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్న ఇండ్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహారావు గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ,బోరెం సంపత్ కుమార్, పండగ రాములు, ధనుగూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీలు వితరణ

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపాడు మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న సారపాక గ్రామపంచాయతీ శ్రీరాంపురం, భాస్కర్ నగర్, తాళ్లగోమ్మూరు అంగన్వాడి కేంద్రలకు కొల్లి ఫౌండేషన్ వారి సహకారంతో 30 కుర్చీలను ప్రాజెక్టు సిడిపిఓ రేవతి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, సెక్టార్ సూపర్వైజర్ సక్కుబాయి,అంగన్వాడి టీచర్లు సులోచన, భారతి, కృష్ణవేణి ఏఎల్ఎంఎస్‌సీ కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నానమ్మ దశదినకర్మలు చేసి ఇబ్బందులు పడుతున్న మనవడు

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
టేకులపల్లి గ్రామపంచాయతీలోని బోడ బజార్ కి చెందిన బోడ మరోని భర్త లక్ష్మా గత రెండు సంవత్సరాల క్రితం మృతి చెందడంతో నిర్వహించవలసిన కర్మకాండలకు ఐదుగురు కొడుకులు కార్యక్రమానికి ముందుకు తీసుకెళ్లాలని పెద్ద కుమారుడి కుమారుడిని కోడల్ని కోరగా మరణించిన దగ్గర నుండి పెద్దకర్మ అయ్యేంతవరకు పూర్తిగా బాధ్యతలను తీసుకొని ఆరు లక్షల వరకు ఖర్చు చేయగా తిరిగి ఇవ్వవలసిందిగా ఐదుగురు అన్నదమ్ములను అడగగా ఇవాళ రేపు ఇవాళ రేపు అని కాలాన్ని వెల్లదీస్తూ ఇప్పటికి రెండు సంవత్సరాలు గడిచిన ఇవ్వకపోవడమే కాకుండా మేము ఇవ్వము ఏం చేసుకుంటావో చేసుకో ఎక్కువగా మాట్లాడితే ప్రాణం తీస్తాము అని బెదిరిస్తున్నారని



భార్యాభర్తలు తెలిపారు. చనిపోయిన బోడ మరోనికి 30 లక్షల స్థిరాస్తి ఉందని పలుమార్లు పెద్ద మనుషుల్లో పంచాయతీ పెట్టగా ఇస్తామని చెప్పి చివరికి డబ్బులు అడిగితే ప్రాణం తీస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. తల్లి కర్మలకు డబ్బులు ఇవ్వను కానీ ఎమ్మెల్యేగా నిలబడి ప్రజలకు సేవ చేస్తానని అంటాడు. మరో ముగ్గురు మాత్రం తల్లి బంగారం ఆస్తి అంత స్తులను అనుభవిస్తారు కానీ ఒక్కరోజు కూడా తల్లికి మంచినీరు పోసిన దాఖలు లేవని తల్లిస్థిరాస్తిపై ప్రతిరోజు గొడవలు పెట్టుకుంటూ ఉన్నారని అన్నారు. మేము ఐదు రూపాయల వడ్డీ చొప్పున ఆరు లక్షల రూపాయలను తెచ్చామని అప్పు ఇచ్చిన వారు గత కొన్ని నెలల నుండి ఇంటి ముందు వస్తున్నారని పరువు పోయే విధంగా మాట్లాడుతున్నారని ఇక వారి మాటలు మేము భరించలేమని మేము కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోవడం తప్ప వేరే మార్గం కనిపించడం లేదని నా కుటుంబానికి ఏమైనా జరగరానిది జరిగితే పూర్తి బాధ్యత బోడ పూనియా. బోడ గంగ. బోడ వాలియా. బోడ లక్ష్మి . బోడ చిన్న .బోడ శాంతి మీరే పూర్తి బాధ్యత వహించాలని కన్నీటి పర్యంతో ఆ దంపతులు ఆవేదన చెందుతున్నారు. వీరిపై పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని అన్నారు.



## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక సర్వే ప్రారంభం

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



టేకులపల్లి మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గురువారం మండల వ్యాప్తంగా టేకులపల్లి గ్రామపంచాయతీ మూడ్ తండా, తండ పంచాయతీ లో తాసిల్దార్ నాగ భవాని ఎంపీడీవో జి రవీంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తులు ఆధారంగా ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించి ప్రభుత్వం రూపొందించిన యాప్ లో నమోదు చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ లో నిర్వహించిన ప్రజా పాలనలో అందజేసిన దరఖాస్తుల ఆధారంగా పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దీప్తి, సందీప్, పాల్గొన్నారు.

# ఇంటింటికీ ఇందిరమ్మ ఇళ్లకై సర్వేయర్లు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇందిరమ్మ ఇళ్లకోసం ఎదురుచూస్తున్న వారి కళలు నిజం కానున్నాయని ఇందిరమ్మ ఇళ్లకై దరఖాస్తు చేసుకున్న వారి సర్వే ప్రారంభమైందని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. గురువారం పట్టణంలోని 9వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి సర్వే చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను ఎంపిక చేసేందుకు దరఖాస్తు దారులందరి ఇంటికి సర్వేయర్లు వచ్చి సర్వే చేస్తారని అన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల యాప్ అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజాపాలనలో ఇళ్లులేవని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి వచ్చి యాప్‌లో వారి పూర్తి వివరాలను నమోదు చేస్తారని తెలిపారు. సర్వేను గెజిట్ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారని, వార్డుల్లో వార్డు అధికారి సర్వే నిర్వహిస్తారన్నారు. యాప్‌లో లబ్దిదారుడి ముఖం గుర్తించడంతోపాటుగా స్థలం భౌగోళిక అక్షాంశాలు, రేఖాంశాల వివరాలను నమోదు చేస్తారన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రగతిని ఏఐ ఆధారిత ఫోటోలు తీస్తారని పేర్కొన్నారు. లబ్దిదారులు తమ పూర్తి వివరాలను సర్వేయర్లకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, మున్సిపల్ కౌన్సిలర్లు నాగలక్ష్మి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇమామ్‌బాయ్, నెల్లూరు సైదులు, ఈశ్వర్ పాల్గొన్నారు.

## భూ పరీక్షలపై విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన కలెక్టర్



**టేకులపల్లి, ప్రభాతవార్త :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండలంలోని ఏకలవ్య పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏకలవ్య పాఠశాల విద్యార్థులు నిర్వహించే భూ మట్టి నమూనాల పరీక్షల విధానంపై ల్యాబ్ లో విద్యార్థులతో తమ సామర్థం ఎలా ఉందో పరిక్షించి తెలుసుకున్నారు. ఇక్కడి విద్యార్థులు ఇతర ఏకలవ్య పాఠశాలల విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలన్నారు. విద్యార్థులు సైటిస్టుగా ఎదగాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే సైన్స్ ప్రోగ్రాంకు విద్యార్థులను తీసుకొచ్చేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముందుగా పాఠశాలలో తాగు నీటి సౌకర్యం లేక ఇతర ప్రాంతాలనుంచి శుద్ధిచేసిన నీటిని తెచ్చుకొని వాడుతున్నామని తెలపగా, ఆలా చేయొద్దని, నీటిలో మినరల్స్ లేకుండా పోతున్నాయని తాగు నీటి ట్యాంకుకు ఫిల్టర్ ఏర్పాటు చేసుకోవాలని, వాటిని కూడా పంపించే ఏర్పాటు చేస్తామన్నారు. స్థానికులకు ఏకలవ్య పాఠశాలలో ఉపాధి అవకాశాలు కల్పించాలని బస్సులను గ్రామస్తులు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రావు, తాహాసిల్దార్ నాగ భవాని, ఏకలవ్య ప్రిన్సిపాల్ నిశాంత్ బద్దుతండ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీవర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, 59 ఉపకులాలకు సమన్యాయం చేయాలని ఎస్సీ కమిషనర్ ఛైర్మెన్ డా.జస్టీస్ షమీం అక్తర్‌కు తెలంగాణ రాష్ట్ర మాదిగ పోరాట సమితి నాయకులు విన్నవించారు. ఈ మేరకు గురువారం ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో కమిషనర్‌ను సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్; రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై 30 సంవత్సరాలు సుదీర్ఘపోరాటం నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోరాటంలో ఎంతో మంది మాదిగలు వీరమరణం పొందారని వారి పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగ ఉపకులాల అంతిమకోరికైన ఎస్సీ వర్గీకరణకు చట్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కత్తి ఉపేందర్, బాసిపంగు సత్యం ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షుడు పాతపొల్లు రమేష్, మాతంగి సంతోష్, మచ్చు పృథ్వీరాజ్, తిప్పారపు ముత్తయ్య, రద్దా సతీశ్, బోశాల దుర్గారావు, మెంతన ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికులకు చలి రక్షణ వస్త్రాలు పంపిణీ



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు పురపాలకం పరిధిలో పారిశుద్ధ్య, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు మున్సిపల్ కౌన్సిలర్ సిహెచ్.శ్రీకాంత్ చలి నుంచి కాపాడుకునేందుకు రక్షణ వస్త్రాలను(మంకీక్యాప్)లను అందజేశారు. గురువారం తెల్లవారుజామున మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మహిళా కార్మికులకు స్వయంగా కమిషనర్ తన సొంత డబ్బులను వెచ్చించి కార్మికుల ఆరోగ్య రక్షణలో భాగంగా మంకీక్యాప్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలితీవ్రత వల్ల కార్మికులు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముఖ్యంగా తలభాగం, ముక్కు, చెవి వంటి వాటికి రక్షణగా ఈ మంకీక్యాప్‌లు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా నిత్యం విధులు నిర్వహిస్తున్న కార్మికుల రక్షణ పురపాలకం బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, ఉద్యోగి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 100రోజుల టీబీ కార్యక్రమం



**గుండాల, ప్రభాతవార్త:**
ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గుండాల మండలంలో 100రోజుల టీబీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైద్యుడు మనీష్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని సాయనపల్లి లో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరంలో 82 మందికి టీబీ వైద్య పరీక్షలను నిర్వహించామని, 54 శాంపిల్స్ సేకరించినట్లు పేర్కొన్నారు. టీబీ వ్యాధిపట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ముందస్తు జాగ్రత్తలను తీసుకోవడం వల్ల టీబీ వ్యాధి నుంచి బయటపడొచ్చని అన్నారు. వ్యాధి సంక్రమించినప్పటికి సరైన మందులను వాడటం వల్ల వ్యాధి నుంచి విముక్తి పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎంను సన్మానించిన పూసపల్లి కమిటీ సభ్యులు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



ఇల్లెందు ఏరియాలో జీఎంగా బాధ్యతలు చేపట్టిన వీసం కృష్ణయ్యను ఇల్లెందు మండలం పూసపల్లి కమిటీ సభ్యులు గురువారం సన్మానించారు. జీఎం కార్యాలయంలో జీఎంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారేపల్లి కుమారస్వామి, సకినాల రాజేశ్వర్‌రావు, మేకల శంకర్, కొమరయ్య, రాజారాం, అంజయ్య, నాగరాజు, లింగమూర్తి, సకినాల రాజయ్య పాల్గొన్నారు.

# ఆసుపత్రి వైద్యుల సేవలకు గుర్తింపే జాతీయ స్థాయి అవార్డు

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది రోగులకు సకాలంలో సేవలు అందిస్తున్నారని, వారి సేవలను గుర్తించిన ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఎన్‌క్యూఏఎస్ సర్టిఫికెట్ తో ప్రశంసించిందని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి జాతీయ స్థాయిలో గుర్తింపు లబించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కొత్వాల నాయకత్వంలో వైద్యులను ఘనంగా సన్మానించారు. గురువారం కాంగ్రెస్ నాయకులు ఆసుపత్రికి వెళ్ళి ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ సోమరాజు దొర, సూపరింటెండెంట్ మెడికల్ ఆఫీసర్ రాంప్రసాద్ లతో పాటు పలువురు డాక్టర్లును సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... వైద్యులు దేవుళ్లతో సమానమని, రోగుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత డాక్టర్లదేనన్నారు. వైద్య సేవలు పట్టణ ప్రాంతాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, గంధం నర్సింహారావు, మస్నా శ్రీనివాస్, ఉండేటి శాంతివర్ధన్, ప్రసాద్, మల్లేష్, దేవా, రాము, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో బాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రజినికుమారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

# అయ్యప్పస్వామి పడిపూజల్లో పాల్గొన్న కొత్వాల

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



గురువారం పాల్వంచ వ బొల్లోరిగూడెంలోని సముద్రాల రాంబాబు, సముద్రాల వంశీ, సముద్రాల సత్యనారాయణల స్వగృహంలో ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి జితేందర్ స్వామి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సముద్రాల వెంకటేశ్వర్లు, రేగళ్ళ శ్రీను, బుడగం విజయ్, పారిపత్తి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. పాత పాల్వంచ గడియకట్ట లో మేస్త్రి గోసం నర్సింహా, కృష్ణవేణి దంపతుల స్వగృహంలో ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవంలో కొత్వాల తోపాటు సతీమణి విమలాదేవి దంపతులు పూజలు చేశారు.

# సీఎం కప్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

*చుంచుపల్లి, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్పు మండల స్థాయిలో జ్యోతిబాపూలే బీసీ గురుకులం విద్యార్థులు పాల్గొని 100 మీటర్స్ మరియు 200 మీటర్స్ 400 మీటర్స్ 800 మీటర్స్ పరుగు పందెంలో మరియు కబడ్డీ కోకో మరియు లాంగ్ జంప్ మరియు జావలింతో మొదలగు వాటిలో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి విజయం సాధించారు విద్యార్థులందరినీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్‌సీవో బ్యూలారాణి ప్రత్యేకంగా అభినందించారు బీసీ గురుకులంలో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రతిభను ముందుండే విధంగా ప్రోత్సహిస్తున్నారు.

## జిల్లా ఆటో మోటార్ మహాసభలు జయప్రదం చేయండి

*జూలూరుపాడు, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*

జిల్లా ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ సభలలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టి యు సి ఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు, మోటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాయల సిద్దు పిలుపునిచ్చారు. గురువారం మాట్లాడుతూ... జిల్లాలో ఆటో మోటార్ కార్మికులు వేలాది మంది పనిచేస్తున్నారని, వీరి పనికి భద్రత లేదని, బ్రతుకుకు గ్యారంటీలేదని, నిత్యం రోడ్లపై ప్రజలను వారి గమ్యస్థానాలకు చేరవేస్తూ ప్రజలకు అవసరమై సేవలందిస్తున్న ఆటో మోటార్ కార్మికుల ప్రాణాలకు గ్యారంటీ లేదని, వారి హక్కుల రక్షణ కోసం ఈ నెల 16న టేకులపల్లిలో ఉదయం 11గంటలకు జరిగే ప్రథమ మహాసభకు ఆటో మోటార్ కార్మికు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిద్దు కోరారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలు



*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

మండలంలోని నాగులగుంపులో గల సియోను ప్రార్థనామందిరంలో సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురష్కరించుకొని ప్రార్థనా మందిరాన్ని రంగులతో సుందరంగా



అలంకరించారు. ముందస్తుగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో సంఘస్థులు పాల్గొని కొవ్వొత్తుల వెలుగులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సియోన్ కుమార్, పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కాక చంద్రం, జాన్సన్, దేవదాసు, ప్రకాష్‌రావు, భాస్కరరావు, సుధాకర్, రాజు, దిలీప్, కిషోర్, ప్రభుదాసు, జైపాల్, పేతురు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం

*కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*



కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంపీడీవో జి.రవీందర్, తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, ఎంఈవో జి.వెంకట్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల గురువారం బహుమతులను ప్రధానం చేసి విజేతలను అభినందించి వారి ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులు క్రీడారంగంతో పాటు విద్యారంగంలో రాణించి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, కామేపల్లి గ్రామ అధ్యక్షులు భూక్యా సీతారాములు, అజ్మీర పాపియా, యువజన కాంగ్రెస్ నాయకులు అజ్మీర శివ, కొర్ర రాములు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# నెమలిపురిలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

*కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం నెమలిపురి గ్రామంలో నిర్వహించి అయ్యప్ప స్వాముల పడిపూజలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఇల్లందు నియోజకవర్గ మార్కెట్ డైరెక్టర్ మాలోత్ బావ్‌సింగ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించిన దీక్షపరులను అభినందించారు. కాగా రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిని సన్మానించారు.

# కోట మైసమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు

*కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆయలంలో హుండీలను గురువారం లెక్కించారు. ఖమ్మం దేవాదాయ శాఖ పరిశీలకులు అనిల్‌కుమార్ పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వాహణాధికారి నల్లమోతు శేషయ్య సమక్షంలో హుండీలను లెక్కించారు. రూ.32,901లు హుండీల ద్వారా రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బడాటి వరప్రసాద్, అర్చకులు బాచిమంచి పుల్లయ్య శర్మ, సిబ్బంది, భక్తులు ఎం.శ్రీనివాసరావు, గోపి, గురు, రాము తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

# సిఎం కప్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు



*దమ్మపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

సిఎం కప్ 2024 క్రీడలలో భాగంగా మండల స్థాయిలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మండలంలోని మందలపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండల అధికారుల చేతుల మీదుగా విద్యార్థులకు మెమోంటోలు, సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్ర రెడ్డి, మండల విద్యాశాఖ అధికారిని కె లక్ష్మి, మండల పంచాయతీ అధికారి డి రామారావు, మండల రెవెన్యూ అధికారి వాణి, పిడిలు, పిఇటిలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహాశీల్దార్



*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*

మండలంలోని నారాయణపురం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహాశీల్దార్ కృష్ణప్రసాద్ గురువారం సందర్శించారు. కేంద్రంలో పట్టాభూమి కలిగిన రైతుల నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తామని వ్యవసాయ అధికారులు తెలపడంతో రైతులు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఎటువంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. ధర్నా విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అయితే ఎఓ అందుబాటులో లేకపోవడంతో ఎమ్మెల్యే సూచన మేరకు తహాశీల్దార్ కృష్ణప్రసాద్ ధాన‌్యం కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి పట్టాదార్ పాస్‌పుస్తకం లేకపోయినా ఆధార్‌కార్డు, భూమికి సంబంధించి ఏదో ఒక ఆధారం ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశించారు.

# ఎస్సీలకు రిజర్వేషన్‌లు పెంచాలని వినతి

*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*



ఎస్సీలకు రిజర్వేషన్‌లు పెంచాలని కోరుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. గురువారం జరిగిన కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గం నుండి పాల్గొన్న బూసి పాండురంగారావు, గుర్రాల శ్రీను, బాణాల నారాయణ, నూనె హనుమంతరావులు ఎస్సీలకు రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం కోసం రిజర్వేషన్‌లు పెంచాలని కోరుతూ వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో అందజేశారు.

# సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శిగా :భూక్యావీరభద్రం



*కొణిజర్ల డిసెంబర్ 12 ప్రభాత వార్త :*
సీపీఎం వైరా డివిజన్ మూడవ మహాసభ కొణిజర్ల మండల పరిధిలో సింగరాయపాలెంలో జరిగినది. నూతన డివిజన్ కార్యదర్శిగా భూక్యా వీరభద్రం ఏకగ్రీవంగా మహాసభలో ఎన్నికయ్యారు.వీరితోపాటు 23 మందిని డివిజన్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. భూక్యా వీరభద్రం ముందుగా ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా పనిచేశారు..2017లో వైరా లో జరిగిన జిల్లా మహసభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికైనారు.2018,2023 అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గ నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా సీపీఎం పార్టీ నుంచి పోటీచేశారు. తెలంగాణ గిరిజన సంఘం కార్యదర్శిగా బాధ్యతల్లో ఉన్నారు. అదేవిధంగా ఆదివాసీ ఆధికార్ రాష్ట్రీయ మంచ్( ఏఏఆర్ఎం) జాతీయ కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారు.ప్రస్తుతం వైరా నియోజకవర్గ సీపీఎం ఇంచార్జ్ గా ఉన్న భూక్యా వీరభద్రం కొణిజర్ల ,ఏన్కూర్, కారేపల్లి, కామేపల్లి, జులూరుపాడు మండలాల్లో ఉన్న పోడంభూములకు పట్టాలు ఇప్పించడంలో ప్రధాన పాత్ర పోషించారు.పోడు ఉద్యమాలలో పీడీ యాక్టు కేసులో ఆరునెలల పాటు చర్లపల్లి జైలు జీవితం గడిపారు. అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నారు దాదాపు 300 రోజులు ఖమ్మం, వరంగల్, చర్లపల్లి జైల్లో జీవితం గడిపారు, సీపీఎం జెండా అండతో నిర్బంధాలను ఎదుర్కొంటూ పోడుసాగుదారులకు అండగా నిలిచారు. గిరిజనుల సమస్యలతోపాటు ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించడంలో భూక్యా వీరభద్రం కీలకంగా ఉన్నారు. భూక్యా వీరభద్రం కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మరియు పార్టీ శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యదర్శి ఎన్నికైన భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రజల పక్షాన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రజలను సమీకరించి అనేక పోరాటాలకు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మహాసభ నిర్వహించిన సింగరాయపాలెం గ్రామ శాఖకు కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు.

## పిహెచ్‌సిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



*కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*
కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.వేడుకలను కేక్ కట్ చేసి డాక్టర్ నెల్లూరి చందన, సిహెచ్ఓ సుధారాణి, హెచ్ఈవో కె.వెంకటేశ్వర్లు ప్రారంభించి స్వీట్లు పంపిణీ చేసి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.పండుగ వాతావరణంలో సాంప్రదాయబద్దంగా నిర్వహించిన ఈ వేడుకలలో స్టాప్ నర్స్‌లు పుష్పలత, దీనాకుమారి, హెల్త్ సూపర్‌వైజర్‌లు లక్ష్మి,నరేందర్ నాయక్, రాధాకృష్ణ, ల్యాబ్ టెక్నిషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య, ఆయుర్వేద విభాగానికి చెందిన విజయ శంకర్, వైద్య సిబ్బంది ఎస్.రమాదేవి, వెంకటరమణ,ఉషా,చిన్ని,టి.తులసి,ముంతాజ్,రేణుకారాణి,సునీత,నవత, నాగేంద్రమ్మ,సిరాజ్,రవిరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన మిరప చెట్టు....7అడుగుల పొడవు

*కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం ఊట్కూరు బీసీ కాలనీ (లెనిన్ నగర్)లో షేక్ హుస్సేన్‌బి ఇంటి ముందు మొలిచిన మిరప చెట్టు ఏపుగా 7అడుగులు పెరిగి చెట్టు నిండా మిరపకాయలు కాస్తున్నాయి.దీంతో ఆ మిరప చెట్టును చూసేందుకు స్దానికులు ఆసక్తిని కనబరుస్తున్నారు.ఏపుగా పెరిగి చెట్టు నిండా కాయలు కాయడంతో ఆ చెట్టు చూపరులను సైతం ఎంతగానో ఆకట్టుకుంటుంది.

## వైభవంగా అయ్యప్ప ఇరుముడి మహోత్సవం

*కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవంను గురువారం అత్యంత భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు, దేవేండ్ల రామకృష్ణ, అయ్యప్ప దీక్షపరులు బోడ రాజేష్, గుగులోతు గోపి,లేతాకుల మహబూబ్‌రెడ్డి,వీరన్న, గురుస్వాములు, భక్తులు, గ్రామస్తులు ధారావత్ రాంజీ నాయక్,భట్టు నాను,బోడ రాంజీనాయక్,మత్రు నాయక్,బానోత్ మంగమ్మ,లక్ష్మి,భట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తోపుడు బండి వితరణ




*వైరా, డిసెంబర్12,ప్రభాతవార్త:*
పర్పుల్ డిఎన్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు, డాక్టర్ నాగసుధ సహకారంతో పర్పుల్ డిఎన్ఏ సొసైటీ కోఆర్డినేటర్ పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో తాటిపూడిలో నివాసం ఉంటూ అనారోగ్యంతో చేత పనులకు వెళ్లలేక వీధుల వెంబడి కూరగాయలు అమ్ముకునే నిమిత్తం రూ.10వేలు విలువ చేసే తోపుడు బండిని వైరాలోని సాయిరం మెడికల్ షాపు వద్ద అందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ తోపుడు బండి ద్వారా కూరగాయలు అమ్ముకుంటూ తమ జీవనోపాధికి కావాల్సిన సంపాదన సమకూర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు మిట్టపల్లి భాస్కర్, చౌడవరపు బద్రి నారాయణ, మిత్రులు శబరి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ముగిసిన సీఎం కప్ క్రీడలు

*కారేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్పు మండల స్థాయి క్రీడలు



గురువారం ముగిశాయి. గ్రామ స్థాయి పోటీలలో గెలిచిన వారికి మూడు రోజుల నుండి మండల స్థాయి పోటీలు నిర్వహించారు. బాలురు, బాలికలకు వేరువేరుగా కోకో, వాలీబాల్, కబడ్డీ, పోటీలు నిర్వహించారు. గురువారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎంపీడీవో జీ సురేందర్, తహశీల్దార్ సంపత్ కుమార్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో యువకుల క్రీడా ప్రతిభను పెంపొందించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ జయరాజు, సూపర్డెంట్ రమేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, విజయ్ కుమారి, పీడీలు సిహెచ్ కృష్ణయ్య, సరస్వతి, బాబు, రామారావు, సీతారాం, మోస తదితరులు పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## సర్వ మానవాళి కోసమే ఏసుక్రీస్తు జననం



*కారేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*
సర్వ మానవాళి కోసం జన్మించిన ఏసుక్రీస్తు జననం అని బిషప్ ఇన్ డోర్నకల్ రైట్ రేవ్ డాక్టర్ కే పద్మారావు అన్నారు. కారేపల్లి లోని సి ఎస్ ఐ చర్చి డోర్నకల్ గ్రూప్ చర్చి కౌన్సిల్ కారేపల్లి పా స్టేట్ పరితోమా దేవాలయం 19వార్షికోత్సవవేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి చర్చి వరకు మహిళలు నిర్వాహకులు పాస్టర్లు పూలు చల్లుకుంటూ చర్చి వద్దకు బిషప్ కు ఘన స్వాగతం పలికారు. చర్చిలో ఏర్పాటుచేసిన సమావేశంలో బిషప్ కే పద్మారావు మాట్లాడుతూ దేవుడు పై ప్రేమ నమ్మకం కలిగి ఉండాలని, దేవుని వాక్యం సజీవమైనదని, దేవుని మాటలే బైబిల్ లో రాసిన వచనాల వలే ప్రజలకు చేరుతాయి అన్నారు. ప్రజల మాటల్లో ఆదరణ ఉండదని దేవుని మాటలు వినడం వలన అది మన మనసు లోతుల్లోకి వెళ్లి పరిశీలనా, పరిశోధన చేసి సత్య శీలున్ని చేస్తుందన్నారు. మంచి మాటలు వినకుండా దుష్టుడు నిరంతరం అడ్డుపడుతూనే ఉంటాడని ఏసుక్రీస్తు నమ్ముకున్న వారు ఆ దుష్టుడికి సైతం లొంగకుండా సద్గుణాలు కలిగి ఉంటారన్నారు. ఈ విశ్వాన్ని రక్షించేందుకు రక్షకుడిగా ఏసుక్రీస్తు జన్మించాడన్నారు. ప్రజలందరూ ఏసుక్రీస్తు పట్ల నమ్మకంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టేట్ చైర్మన్ తలారి దేవ ప్రకాష్ ఇంచార్జ్ ఫెస్టేటర్ శ్రీనివాసరావు తలారి చంద్ర ప్రకాష్ పాస్టర్లు కమిటీ సభ్యులు స్త్రీల మైత్రి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ దురుద్దేశంతోనే ఎస్సీల వర్గీకర వర్గీకరణ



*కారేపల్లి,డిసెంబర్ 12 ప్రభాత వార్త*
ర్తాజకీయ దురుద్దేశంతోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టారని, రాజ్యాంగ నిబంధనలు ఉల్లంఘించడం నేరమని మండల మాల మహానాడు నాయకులు సోమందల నాగరాజు అన్నారు.ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏక సభ్య కమిటీ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి మద్దెల సాయికుమార్ తో కలిసి హాజరయ్యారు.ఎస్సీల వర్గీకరణ అనే అంశంపై అభిప్రాయ సేకరణలో భాగంగా లిఖితపూర్వక పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...రాజకీయ దురుద్దేశంతోనే ఎస్సీల విభజనకు పూనుకున్నారని,అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సవాలు చేస్తూ నేడు రిజర్వేషన్ల పేరుతో కులాలను విడదీసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు.ఇది ముమ్మాటికీ హేయమైన చర్య అని అన్నారు.రాజకీయ చదరంగంలో కులాల పేరుతో వర్గీకరణలు చేపట్టి తమ మిత్రులను తమని తామే శత్రువులుగా ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎదురవడం అత్యంత బాధాకరమని అన్నారు.

# నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకాలను పెంచుదాం

## మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు సమావేశంలో పిఓ

సత్తుపల్లిడిసెంబర్ 12 (ప్రభాతవార్త)

సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు దిశా నిర్దేశంతో సత్తుపల్లి లోని కిష్టారం ఓసి లో గురువారం మల్టీ డిపార్ట్మెంటల్ టీం సభ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఓసీలో సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగుదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా ఈరోజు కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి



నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం మీటింగ్ ఏర్పాటు చేసినట్లు టీం సభ్యులు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వీ. నరసింహారావు మాట్లాడుతూ మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం మరియు సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది. అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎజీఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత,డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రమణారావు, మేనేజర్ బుడగం. రామకృష్ణ, రక్షణ అధికారి గోపి కిషోర్, సంక్షేమ అధికారి వి.సందీప్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ ఏ.కిషోర్, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ జి.బాలాజీ, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు మరియు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## క్రీడ విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన చైర్మన్



సత్తుపల్లి డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

సత్తుపల్లి మున్సిపాలిటీ స్థాయిలో క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్2024 టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవిబా బు తెలిపారు. మునిసిపాలిటీలోని బాలుర జడ్పీహెచ్ఎస్ ఆవరణలో నిర్వహించిన పోటీలలో సత్తుపల్లి మున్సిపాలిటీ సీఎం కప్2024 వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, ఫుట్బాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలలో విజేతలైన క్రీడాకారులకు సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలలో పాల్గొన్న విజేతలకు గురువారం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ కమిషనర్ ఎం రవి బాబు , హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కదం తొక్కిన రైతన్నలు



తల్లాడ, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానాలు చేసిన రూ. 2 లక్షల ఋణమాఫీ, ఇళ్ళు లేని లబ్ధిదారులకు ఇళ్ళు మంజూరు చేయాలని, రైతు బంధు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో తల్లాడలో గురువారం ఆందోళన చేపట్టారు. ముందుగా సిపిఎం కార్యాలయం నుండి రింగ్ రోడ్ సెంటర్ గుండా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలుచేయలేక అయోమయానికి గురిచేస్తుందని, ప్రభుత్వం తక్షణమే రైతుల ఖాతాల్లో రూ. 2 లక్షల ఋణమాఫీను జమచేయాలని కోరారు. రెండో దఫా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని ప్రకటించి ఖాతాల్లో డబ్బులు లేకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఉన్న



స్వామినాధన్ కమీషన్ తీర్మానాలను అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమానంతరం పోస్టాఫీస్ వద్ద పోస్ట్కార్డుల ద్వారా ప్రభుత్వానికి పంపి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు తాతా భాస్కరరావు, డివిజన్ సిపిఎం కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, చల్లా నాగేశ్వరరావు, పులి కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, పులి వెంకట నర్సయ్య, నల్లమోతు మోహన్రావు, కళ్యాణం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్



కల్లూరు, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన తాళ్ళ అప్పయ్య ఇటీవల మృతిచెందగా గురువారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి, అప్పయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అలాగే అదే గ్రామానికి చెందిన కీ.శే.లు తాళ్ళ చిన్న రామకోటి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు, పొట్టూరు అర్జున్రావు, బత్తుల రాము, నల్లగట్ల పుల్లయ్య, పోటు శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్లో యూనివర్శల్ ప్రభంజనం



తల్లాడ, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)

గత రెండు రోజులుగా డాన్బాస్కో పాఠశాలలో జరిగిన మండల స్థాయి సీఎం కప్ పోటీలలో స్థానిక యూనివర్శల్ విద్యాలయంకు చెందిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మల్లారం పంచాయితీ కింద ఆడిన యూనివర్శల్ విద్యార్థులు ప్రతి ఆటలోను తమ టీమ్ను ముందంజలో నిలిపారు. విద్యాలయానికి చెందిన 18 మంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఖో ఖోలో జిగిషా, భార్గవి, సాయి శ్రీవర్షిని, రమ్యశ్రీ, తన్మాయ్, అరవింద్ కుమార్, కౌశిక్ జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో పాటు కబడ్డీలో భార్గవి, రమ్య, జిగిషా ఎంపికయ్యారు. అలాగే వాలీబాల్లో దివ్యశ్రీ, శ్రీజ, భార్గవి, గోపీచంద్, లాంగ్ జంప్లో భార్గవి, జిగిషా, రన్నింగ్లో సాయిచరణ్, భార్గవిలు ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ టికె. ప్రసన్నన్, వ్యాయామ ఉపాధ్యాయుడు యం. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి



సత్తుపల్లి డిసెంబర్ 12 (ప్రభాతవా ర్త)

పదో తరగతి వార్షిక పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలు కోసం ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థులను సిద్ధం చేయించాలని వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ కే సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. సత్తుపల్లి మండలం బి గంగారం లోని దాసర వీరారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ను గురువారం ఆర్జెడి సందర్శించారు. తెలంగాణ బయాలజికల్ సైన్స్ ఫోరం తరఫున రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. టాలెంట్ టెస్ట్ లలో పాల్గొనడం వల్ల పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారని విద్యార్థులకు ఆయన సూచించారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించి వారికి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఎం జయరాజు టాలెంట్ టెస్ట్ నిర్వాకులు బి మాధవి ఎన్ రమేష్ మండలంలోని బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## సాంకేతిక కారణాలతో ధరణి నిలిపివేత

తల్లాడ, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)

సాంకేతిక కారణాల వలన ధరణి సేవలు నిలిపివేయడం జరిగిందని తహశీల్దార్ ఏ. వనజ తెలిపారు. ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయం వరకు ధరణి పోర్టల్ డేటాబేస్ వెర్షన్ అప్గ్రేడ్ కార్యక్రమంలో భాగంగా ధరణి పోర్టల్ సేవలు అందుబాటులో ఉండవని, కావున రైతులు సహకరించాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.

# ఒంటిగంట దాటిందో..ఇంటికే..!!

**-జీళ్లచెరువు పశువుల ఆసుపత్రిలో -సిబ్బంది ఇష్టారాజ్యం.. -సమయపాలనకు తిలోదకాలు..**
**-ఉదయం పదయినా వచ్చేదిలేదు.. -మధ్యాహ్నం ఒకటి దాటితే ఉండేదిలేదు..**
**-ఇబ్బందులు పడుతున్న రైతులు, -పశువైద్య సిబ్బంది తీరుతో ఇక్కట్లు**

### -కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వేడుకోలు

కూసుమంచి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త) : ఖమ్మం నుంచి సూర్యాపేట రోడ్డులో ఉండి, ఖమ్మం పట్టణానికి 15కిలోమీటర్లు కూడా దూరం లేని జీళ్లచెరువులోని పశువుల వైద్యశాల సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు రైతులకు, గొర్రెల, మేకల పెంపకందారులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది. ఉదయం 9గంటలకే కార్యాలయానికి రావాల్సిన సిబ్బంది 10గంటలైనా రాకపోగా.. మధ్యాహ్నం ఒంటిగంట దాటిందంటే ఉండే పరిస్థితి లేదని ఆరోపిస్తున్నారు. ఒకవేళ వచ్చినా తమకు నచ్చినంతసేపే ఆసుపత్రిలో ఉండి పలాయనం చిత్తగిస్తున్నారు. ఒంటి గంట దాటితే చాలు ఇక పనిముగిసిందని తమపని కానిస్తూ కార్యాలయానికి తాళం వేస్తున్నారు. ఇదంతా గత కొన్ని ఏండ్లుగా సాగిస్తూ ఆర్థికమోసానికి పాల్పడి ప్రభుత్వ ఖజానా



కాజేస్తున్నారు. మాకు నచ్చినట్టే ఉంటాం.. మాఇష్టం వచ్చినట్టే డ్యూటీ చేస్తాం అన్నట్లు వ్యవహస్తున్నారు. ప్రభుత్వం రూ.లక్షలలో జీతాలు ఇస్తుంటే సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుమాత్రం అందుకు భిన్నంగా ఉంది.

### ఆర్థికమోసానికి పాల్పడుతున్న సిబ్బంది..

పశువుల ఆసుపత్రిలో ముగ్గురు సిబ్బంది ఒకరికి ఒకరు సహకరించుకుంటూ తమ పనులు తాము చక్కబెడుతూ తమకు నచ్చిన విధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముగ్గురిలో ఎవరు అందుబాటులో లేకున్నా కార్యాలయం పనిమీద బయటికి వెళ్లినట్లు సర్దిచెప్పుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

### ఇబ్బందులు పడుతున్న మూగజీవాలు

జీళ్లచెరువు పశువుల ఆసుపత్రికి కేశవాపురం, అగ్రహారం, గోపాలరావుపేట తదితర గ్రామాలనుంచి రైతులు, గొర్రెల, కోళ్లు, కుక్కలు, మేకల పెంపకందారులు తమ జంతువులను వైద్యం నిమిత్తం తీసుకొస్తుంటారు. అలాంటి వారికి సిబ్బంది అందుబాటులో లకుండా ఉండేసరికి జంతువులకు సరైన సమయంలో వైద్యం అందక వారు మూగజీవాల వేదన చూడలేక నానా ఇబ్బందులు పడుతున్నారు.

### ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి

ఇప్పటికైనా పశువైద్య సిబ్బంది జీళ్లచెరువు వైద్యశాలలో ఉదయం 9గంటలకు విధులకు హాజరై, సాయంత్రం 4గంటల వరకు విధులలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జంతు ప్రేమికులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# భగత్ వీడు పంచాయతీ కార్యాలయం ఎక్కడ

**-కనీసం సూచిక బోర్డు ఏర్పాటు చేయని పంచాయతీ కార్యదర్శి - అద్దె భవనానికైనా బోర్డు లేని వైనం**
**-వీధిలైట్లు వెలగక గ్రామస్తుల అవస్థలు- చేతిపంపుల పరిస్థితి దేవుడు ఎరుగు**
**- కన్నెత్తి చూడని ప్రత్యేక అధికారులు -ఎంపీడీవో, ఎంపీవోల మాట పెడచెవిన పెడుతున్న కార్యదర్శి...??**

కూసుమంచి, (ప్రభాతవార్త) కూసుమంచి మండలం 41 గ్రామపంచాయతీలలో ఏ పంచాయతీకి లేని దుస్థితి భగవద్వీడు తండాకు వచ్చింది. ఈ గ్రామంలో ఉన్నటువంటి నివాసాలన్నిటినీ వెతికినా గాని పంచాయతీ కార్యాలయం ఎక్కడుందో దొరకని పరిస్థితి. ఎందుకని అవాక్కవుతున్నారా...? పంచాయతీ కార్యాలయం పలానా దగ్గర ఉందని తెలిపే సూచిక బోర్డు కానీ, గ్రామపంచాయతీ కార్యకలాపాలు నిర్వహిస్తున్న అద్దె భవనానికి ఇదే పంచాయతీ కార్యాలయం అని సూచించే బోర్డు కానీ లేకపోవడం విడ్డూరం. ఈ విపరీత పరిస్థితి ఎదురు కావడంతో ప్రతి ఒక్కరు గ్రామంలో పంచాయతీ కార్యాలయం ఎక్కడ ఉందో తెలియక గ్రామ పంచాయతీకి వచ్చే వారు అయోమయానికి గురవుతున్నారు. ఇదంతా పంచాయతీ కార్యదర్శికి తెలియదా అంటే తెలుసు కానీ విధుల పట్ల అతనికి ఉన్న చిత్తశుద్ధికి ధర్పం పట్టే పరిస్థితి. తాను పనిచేస్తున్న కార్యాలయానికి కనీసం బోర్డు ఏర్పాటు చేసుకొని దుస్థితిలో పంచాయతి



కార్యదర్శి తీరు ఉండడంతో పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రభుత్వం ఈ గ్రామానికి పంచాయతీ భవనం మంజూరు చేసింది. ప్రస్తుతం ఆ భవనం నిర్మాణ దశలో ఉంది. కానీ అప్పటివరకు విధులు నిర్వహిస్తున్న అద్దె భవనానికి కనీసం పంచాయతీ కార్యాలయం ఇదే అని తెలిపే సూచిక బోర్డు గాని బోర్డు గాని లేకపోవడం శోచనీయం. ఇక గ్రామంలో వీధిలైట్లు రాత్రిపూట వెలగడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తమ ఇండ్లు మొత్తం పంటచేలకు దగ్గరగా ఉన్నాయని పాములు, తేళ్ల నివాసగృహాల్లోకి వస్తున్నాయని వాపోతున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని చేతిపంపులు కూడా సరిగా పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా ఇవేమీ తన పరిధిలోకి రానట్లుగా పంచాయతీ కార్యదర్శి వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. తాను సీనియర్ పంచాయతీ సెక్రటరీ అయి ఉండి కూడా చిన్న పంచాయతీ నిర్వహణ పట్ల నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం పట్ల పలువురు పెదవిరుస్తున్నారు. గ్రామాల్లో విధులు నిర్వహణ పట్ల ఎంపీడీవో ఎంపీవోలు పలుమార్లు హెచ్చరించి మీటింగ్లు పెట్టి చెబుతున్నా గాని పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడం పట్ల వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి కేటాయించిన ప్రత్యేక అధికారి కనీసం ఈ గ్రామం వైపు కన్నెత్తి చూడకపోవడంతో పంచాయతీ కార్యదర్శి ఆడింది ఆట పాడింది పాటగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండల ఉన్నతాధికారులు ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీ కార్యదర్శి విధుల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న అధికారులు

పెద్దవూర, డిసెంబరు 12 (ప్రభాతవార్త): ప్రజా పాలనలో భాగంగా మండలంలోని చలకుర్తి గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న వారు జాబితా ప్రకారం పంచాయతీ కార్యదర్శి క్షేత్ర స్థాయికి వెళ్లి అరు ్హల వివరాలు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో ప్రధానంగా బీపీఎల్ పరిధిలో ఉన్న కుటుంబమై ఉండ, ఇల్లు లేకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లలితవెంకట్ రెడ్డి, బైకాని లక్ష్మయ్య యాదవ్, ముదిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, తుమ్మలపల్లి సుధాకర్



రెడ్డి, గగ్గనపల్లి మోహన్ రెడ్డి, పిల్లి శంకర్ యాదవ్, బోయ తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచేందుకు టాలెంట్ టెస్ట్లు



నేలకొండపల్లి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త): విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు టాలెంట్ టెస్ట్ పోటీలు ఎంతో దోహదపడతాయని నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని మండల పరిషత్ కార్యాలయం నందు జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఇనుముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి వారిలో పరీక్షలు అంటే భయాన్ని తొలగించడానికి ఈ పరీక్షలు బాగా ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. ఈ టాలెంట్ టెస్ట్ పోటీలలో ఆంగ్ల విభాగంలో ప్రథమ బహుమతిని నేలకొండపల్లి జెడ్పీఎస్ఎస్ గర్ల్స్ విద్యార్థిని పిఎస్ బి.అమృత, ద్వితీయ బహుమతిని నేలకొండపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎస్‌వివిఎస్ శివానంద్ గెలుపొందారు. అలాగే, తెలుగు మీడియం విభాగంలో ప్రథమ బహుమతిని స్థానిక జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి జి.ప్రేమ్‌సాగర్, ద్వితీయ బహుమతిని అప్పలనర్సింహాపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎం.గోపిచంద్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు బి.రవిరాజా, టిపిఎస్ఎఫ్ కమిటి సభ్యులు గోవిందరావు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, లెనిన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను వేధించే వారిపై చర్యలు చేపట్టాలి



నేలకొండపల్లి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త): దివ్యాంగులను మానసికంగా వేధింపులకు గురి చేసే వారి పై కఠినచర్యలు చేపట్టాలని బిటిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య డిమాండ్ చేసారు. ఇటీవల రాయగూడెం గ్రామం నందు ఆత్మహత్యకు పాల్పడిన దివ్యాంగుడు యర్రం రామారావు దశదిన కార్యక్రమం గురువారం మృతుడి స్వగృహం నందు జరిగింది. మృతుడు యర్రం రామారావు చిత్రపటం వద్ద బిటిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిటిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య మాట్లాడుతూ దివ్యాంగులు ఎవ్వరు ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఆయన చెప్పారు. దివ్యాంగులకు ఏమైనా సమస్య వస్తే సంఘం దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని ఆయన చెప్పారు. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని ఆయన చెప్పారు. దివ్యాంగులకు చట్టం రక్షణ కల్పిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులు పాల్గొన్నారు.

# కార్పోరేషన్ విధులు పకడ్బందీగా నిర్వహించాలి

**రాబోయే 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలి**

**పారిశుధ్య సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి**

**మంచి నీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**

**వర్షాకాలం కంటే ముందు ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి కావాలి**

**వర్షాకాలం కంటే ముందు రాజమండ్రి రహదారి పూర్తి కావాలి**

**మునిసిపల్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, కార్పొరేషన్ డిసెంబర్ 12:ప్రభాత వార్త**

ఖమ్మం నగర పరిధిలో కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,...కార్పోరేషన్ లో విలీనమైన పంచాయతీలలో కార్మికుల కొరత, త్రాగు నీటి సమస్యలు, ఫాగింగ్ యంత్రాలు, పనిముట్లు లేవని క్షేత్ర స్థాయి నుంచిఫిర్యాదులుఅందుతున్నాయని, ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మొదటి ప్రాధాన్యతగా పనిముట్లు, ఫాగింగ్ యంత్రాలు కొత్తవి కొనుగోలు చేసి సంబంధిత విలీన ప్రాంతాలకు సరఫరా చేయాలని మంత్రి అన్నారు. ప్రతి డివిజన్ కు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ లు తయారు చేసిసంబంధిత డివిజన్ ఇంజనీర్ అధికారులు, డివిజన్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు ఉండేలా చూడాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది కొరత ఉందని, అటెండెన్స్ తప్పుగా నమోదు అవుతుందని, నీటి లీకేజీ సమస్యలు వేగంగా పరిష్కారం కావడం లేదని మంత్రి అన్నారు. నగరంలో విద్యుత్ కనెక్షన్లు సంబంధించి దరఖాస్తులు వెంటనే డిస్పోజ్ చేయాలని, అనర్హత ఉంటే వెంటనే ఆ దరఖాస్తుదారు లకు తెలియజేయాలని అన్నారు. పార్కు, జంక్షన్ ల నిర్వహణ సరిగ్గా లేదని, దీనిని మరింత మెరుగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని మంత్రి అన్నారు. కుక్కల జనాభా నియంత్రణ ఆపరేషన్ లక్ష్యాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా మొక్కల పెంపకం పర్యవేక్షించాలని అన్నారు. ప్రైవేట్ స్థలాల్లో ఫెన్సింగ్ వేసుకోవాలని, అక్కడ చెత్త చేరడానికి వీలు లేదని, రెండు, మూడు సార్లు నోటిసు ఇచ్చిన తరువాత కూడా యాజమాన్యుల నుంచి స్పందన రాకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, నగరంలో ప్రభుత్వ సంస్థల్లో ముందస్తుగా ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా ఇంకుడు గుంతల నిర్మాణం జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు.రాబోయే 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని అన్నారు. స్లాటర్ హౌస్ కు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి ఆర్డీవో ను ఆదేశించారు. ఖమ్మంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని, కొత్తగా త్రాగునీటి కోసం ఏ పనులు చేపట్టాలి, అమృత్ క్రింద ఎలా చేపట్టాలి వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య, త్రాగు నీరు పరిశీలించి రోజు రిపోర్ట్ అందించేలా అబ్జర్వర్లను నియమించుకోవాలని మంత్రి మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా బల్క్ నీటి సరఫరా అందించే ప్రైవేట్ పరిశ్రమలు, సంస్థల వివరాలు అందించాలని అన్నారు. వర్షా కాలం వచ్చే లోపు నగరంలో వరదల నియంత్రణకు చేపట్టాల్సిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. రోడ్లను ఆక్రమిస్తూ ర్యాంపుల నిర్మాణం జరుగుతుంటే సిబ్బంది సైలెంట్ గా ఉండటం ఏంటని మంత్రి ప్రశ్నించారు. రోడ్లను ఆక్రమించి నిర్మాణం జరిగే ర్యాంపులను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్స్, వైన్ షాపుల ముందు



వాహనాల పార్కింగ్ విపరీతంగా ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీటిని పరిష్కరించాలని అన్నారు. గంజాయి విక్రయాలు చేసే వారిపై పి.డి యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. మన నగరానికి ఎట్టి పరిస్థితుల్లో గంజాయి, మాథక ద్రవ్యాల సరఫరా రావడానికి వీలు లేదని, యువత భవిష్యత్తు దృష్ట్యా అత్యంత ప్రాధాన్యత అంశంగా డ్రగ్స్ అంశాన్ని పరిశీలించాలని అన్నారు. రాబోయే వర్షాకాలం కంటే ముందు రాజమండ్రి రహదారి పూర్తి కావాలని, దీని కోసం ధంసలాపురం ఫ్లై ఓవర్ తో సహా పూర్తి కావాలని అన్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,.. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ కు క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చర్యలు చేపట్టామని, ప్రతి వాహనాన్ని జిపిఎస్ ట్రాకర్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నామని అన్నారు.ప్రతి డివిజన్ అధికారి పరిధిలో నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణబాధ్యతలుఅప్పగిస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త వేర్వేరుగా వచ్చే విధంగాఅవగాహనకల్పిస్తున్నామని అన్నారు.పారిశుధ్య సిబ్బంది కేటాయింపు ప్రతి డివిజన్ కు ఒకే విధానంలో కాకుండా శాస్త్రీయ పద్ధతిలో చేస్తున్నామని అన్నారు. డివిజన్ ప్రతి స్ట్రెచ్ కు పారిశుధ్య సిబ్బంది విధులను పక్కాగా కేటాయించి, పారిశుధ్య ప్రణాళిక అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.డివిజన్ లో ఎటువంటి చెత్త వస్తుంది గమనించి పారిశుధ్య ప్రొఫైల్ ప్రతి డివిజన్ కు తయారు చేస్తున్నామని అన్నారు. నగరం కార్పొరేషన్ పరిధిలో జ్యూస్ షాపులు, హోటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్, మొదలగు వాణిజ్య కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నాయి, అక్కడి నుంచి ఎటువంటి చెత్త వస్తుంది, రోడ్డుపైన ఆ చెత్త పడకుండా పటిష్టచర్యలుతీసుకుంటున్నామని అన్నారు.ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేసి, ప్రతి నెలా కార్పొరేషన్ పరిధిలో హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెడ్తున్నామని కలెక్టర్ తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త సెగ్రిగేషన్ పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ బ్యాన్ అమలు ప్రణాళిక ప్రకారం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,ప్రతి డివిజన్ కు పారిశుధ్య ప్రణాళిక తయారు చేశామని, ప్రతి డివిజన్ సంబంధించిన వాటర్ మ్యాన్, లైన్ మ్యాన్, పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు సంబంధిత ప్రజలకు తెలిసే విధంగా గోడలపై రాశామని, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించామని, పారిశుధ్య వాహనాల్లో జిపిఎస్ ఏర్పాటు చేసి ఆ వాహనాల మూమెంట్ ను మానిటరింగ్ చేస్తున్నామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య కంట్రోల్ రూమ్ శుక్రవారం నుంచి ప్రారంభిస్తామని, పారిశుద్ధ్య కార్మికులకు షూస్, మొదలగు సేఫ్టీ మేటిరియల్ సరఫరా చేశామని, పోస్టాఫీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారిశుధ్య సిబ్బంది జీవిత బీమా కల్పనకు చర్యలు చేపట్టామని, పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య సమస్యల నిమిత్తం 5 లక్షల రూపాయల రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేశామని అన్నారు.యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతి రోజూ 15 నుంచి20ఆపరేషన్లుచేస్తున్నామని, కోతులు, పందుల సమస్య పరిష్కారం కోసం సంబంధిత ప్రైవేట్ ఏజెన్సీలతో సంప్రదింపులు జరుగుతున్నా యని, సమస్య ఉన్న వీధిలైట్ల రిప్లేస్మెంట్ కు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఉత్సవాలు ఘనంగా జరపాలి



**- సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్12**

సీపీఐ శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరపాలని ఆపార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం మణుగూరు మున్సిపాలిటీలోని శేషగిరినగర్ గ్రామంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడా రు. పినపాక ఏజెన్సీ ప్రాంతంలో సీపీఐ నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. మణుగూరు మున్సిపాలిటీలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నా యని, ప్రతి గ్రామంలో పరిస్థితులు అద్వా న్నంగా ఉన్నాయని, డ్రైనేజీలు దుర్వాసన వస్తున్నాయని, రోడ్లపై ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తుందని అన్నారు. మున్సిపాలిటీ లోని మారుమూల గ్రామాలను గ్రామపం చాయతీలుగా చేయాలని అన్నారు. మున్సి పాలిటీ ప్రజల బాధను పట్టించుకునే పరిస్థి తిలో ఎవ్వరూ లేరని ఆవేదన వ్యక్తం చేశా రు. అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజ ల పక్షాన సీపీఐ నిరంతరం పోరాటం చేస్తు ందని, సమస్యల పరిష్కారం కోసం ప్రజ లకు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా కార్య దర్శి మున్నా లక్ష్మికుమారి, నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, పట్టణ కార్య దర్శి దుర్గ్యాల సుధాకర్, తోట రమేష్, జక్కుల రాజబాబు, బూక్యా వీరు తదితరులు పాల్గొన్నారు.

## సుక్మా జిల్లాలో ll మంది మావోయిస్టులు లొంగుబాటు

**చర్ల, ప్రభాతవార్త :**



ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సలిజం నిర్మూలన,పునరావాస విధానం, మియాద్ మిలనర్ పథకంతో పాటు మావోయిస్టులు ఉద్యమం పట్ల ఆదివాసీలు ఆకర్షితులు అవుతున్న ఉండేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతుంది. ఈ క్రమంలో పోలీసులు చేపట్టే కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన 11 మంది మావోయిస్టులు గురువారం సుక్మా జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో జోగేంద్రయాదవ్, శ్యామల దేవా, మాడ్వి గంగా, మడకం నందా, మడకం ముఖేష్, హేమ్లా జోగా, బార్సె లక్మా, సోడి ముక్తా,మడకం హంగా, మడివి బొజ్జా, హేమ్లా సుక్లులు ఉన్నారు. వీరు గత కొంతకాలంగా మావోయిస్టుల ఉద్యమంలో పాల్గొన్నారని సుక్మా జిల్లా సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ అమిత్‌ప్రకాష్, తెలిపారు.లొంగిపోయిన మావోయిస్టులకు ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని తెలిపారు.

## పాల్‌రాజ్ కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్ విజయవంతం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన మేడివాయి గ్రామంలోని డా.పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎస్వీఆర్ హ్యూమన్ క్యాపిటల్ సొల్యూషన్స్ హైదరాబాద్ సహకారంతో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ వరలక్ష్మీ, సెక్రటరి సి.జకరయ్య, కరస్పాండెంట్ వి.రాజశేఖర్‌ల ప్రోత్సాహంతో జరిగింది. ఈ డ్రైవ్‌లో మొత్తం 200 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 50 మంది ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వరలక్ష్మి మాట్లాడుతూ ... భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే ఆకాంక్షించారు. డా.పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తు పురోభివృద్ధికి ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని, విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో, వారి ప్రతిభను ప్రోత్సహించడంలో, వారిని అగ్రశ్రేణి కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపిక చేసేందుకు అసలు రాజీ పడదని పేర్కొన్నారు. కాలేజీ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందని, ఈ ఏప్రిల్ నెలలో 4 ప్రముఖ ఎంఎన్‌సీ కంపెనీలతో మరొక క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి.హతిరామ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి జి.ధనలక్ష్మీ, ప్రతి విభాగం అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 16న జిల్లాస్థాయి సీఎం కప్ -2024 పవర్ లిఫ్టింగ్ పోటీలు

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగనున్న సీఎం కప్ 2024 లో భాగంగా జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, పవర్ లిఫ్టింగ్ లో పాల్గొనే క్రీడాకారులు, తమ ఆధార్ కార్డ్ తీసుకొని ఈ నెల 16న ఉదయం 8:30 గంటలకు సిటీ స్టైల్ జిమ్ అంబేద్కర్ సెంటర్, భద్రాచలం లో రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, జూనియర్ బాయ్స్ అండ్ జూనియర్ గర్ల్స్ వయస్సు 23 లోపు మాత్రమే కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను ఈనెల 27 నుంచి జనవరి 2 వరకు జరిగే స్టేట్ కాంపిటీషన్ కు అర్హత సాధిస్తారని, ఈ పోటీలలో పాల్గొనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదుని, అర్హత కలిగిన ప్రతి క్రీడాకారుడికి ప్రవేశం ఉచితం అని అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు.

## కల్వర్టు పనులను పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల గ్రామం వద్ద జరుగుతున్న కల్వర్ల నిర్మాణ పనులను భద్రాచలం ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్ గురువారం పరిశీలించారు. పర్ణశాల గ్రామ సమీపంలో ఉన్న చెరువు నుంచి నీళ్ళు రహదారిపైకి చేరి యాత్రికులు ఇబ్బందులు పడుతుండడంతో సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకుని వెళ్లారు. దీంతో జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ సీఎస్ఆర్ ఇంట్రెస్ట్ నిధుల నుంచి సుమారు రూ.3లక్షలు కల్వర్టు నిర్మాణ పనులకు మంజూరు చేశారు. అట్టి పనులు జరుగుతున్న తీరును ఈ ఈఈ సందర్శించి పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలుచేశారు. అనంతరం పర్ణశాలలోని గోదావరి వద్ద ఉన్న పుష్కర ఘాట్‌లను సందర్శించారు. రానున్న ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా గోదావరి వద్ద చేపట్టబోయే ముందు జాగ్రత్త పనులపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. డీఈ మధుసూదన్‌రావు, ఏఈలు రాజుసుహాస్, హర్ష, పలువురు ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15న దత్తసాయిబాబా జన్మదిన మహోత్సవాలు

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపాడు మండలం సారపాక రాజీవ్ నగర్ లో కొలువైన దత్తాత్రేయ అవతారమైన శ్రీ దత్తసాయిబాబా జన్మదిన వేడుకలను ఈనెల 15 న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయకమిటి సభ్యులు ప్రభాతవార్తతో మాట్లాడారు. ఈ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 8.30 నిమిషాల వరకు విశేషమైన అభిషేకాలు, అష్టోత్తర పూజలు ఉంటాయని ఉదయం 5 గంటలకు సుప్రభాతం, 5.15 నిమిషాలకు కాగడహారతి, 6 గంటలకు గణపతి పూజ, పుణ్యాహావచనం, మండపరాధన, కవశస్థాపన 6.30ని పంచామ్రుతాభిషేకాలు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 7.30ని నూతన పట్టువస్త్రాలంకరణ, 10.00 గం భక్తుల గోత్రనామ పుష్పార్చన, 12 గంటలకు మహానైవేద్యం, పంచాహారతి, మధ్యాహ్నం 1 గంటకు అన్నసంతర్పణ సాయంత్రం 6.15 ని సాయం సంధ్యాహారతి, రాత్రి 7.00 గంటల కు పల్లకీ ఉత్సవం 8.30 ని పవళింపుసేవ, తీర్ధప్రసాద వినియోగం చేపడతారని, ఈ మహాపర్వదినంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ దత్తసాయిబాబా కృపాకటాక్షాలు పొందాలని కోరారు.

## హార్టఫీల్నెస్ సంస్థ ద్వారా విద్యార్థులకు యోగ శిక్షణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం నందు ఎన్ఎస్ఎస్ నేతృత్వంలో విద్యార్థిని విద్యార్థులకు హెల్ప్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హెల్ప్ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. ప్రోగ్రామ్ ప్రెసెంట్ డి.బుజ్జి కృష్ణమ్మ రాజు, ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ సీత మహాలక్ష్మీ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు మానసిక ధైర్యం, రిలాక్సేషన్ అండ్ మెడిటేషన్, టైం మేనేజ్మెంట్, రిజొనేషన్, డెసిషన్ మేకింగ్ స్కిల్స్, హౌ టు బిల్డ్ కరేజ్ అండ్ కాన్ఫిడెన్స్ అను అంశాల గురించి తెలియజేశారు. ఈ ప్రోగ్రాం ఉద్దేశించి ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణవేణి మాట్లాడుతూ ... ఇంటర్ బోర్డు సెక్రటరీ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా మంచిదని విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత కలిగి చదివినవి చక్కగా గుర్తుంటాయని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి యోగ దోహదపడుతుందని తెలియజేశారు. చక్కగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాస్ రావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌కు ధరఖాస్తు చేసుకోండి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

2024-25 విద్యా సంవత్సరం నకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. తెలంగాణఈపాస్.సీజీజీ.జీవోవి.ఇన్ అనే వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. "న్యూస్కీం డేస్కాలర్స్ ద్వారా 05 తరగతి నుండి 08 తరగతి వరకు చదువుతున్న బాలురకు రూ.1000లు, బాలికలకు రూ.1500లు మంజూరు అవుతాయని, రాజీవ్ విద్యా దీవెన స్కీం ద్వారా 9,10 తరగతులు చదువుతున్న డేస్కాలర్స్‌కు రూ.2,250లు, హాస్టలర్స్‌కు రూ.4,500లు సంవత్స రమునకు మంజూరు అవుతాయని అన్నారు. కావున విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువపత్రములు, బ్యాంకు పాస్ పుస్తకములతో పైన తెలిపిన వెబ్సైట్ ద్వారా ఈ స్కీం నందు ఈనెల 31వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు.

## మృతుల కుటుంబాలకు సిపిఎం నాయకుల సానుభూతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలో అంజుబాక గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొర్స చిలకమ్మ తల్లి కొర్స ఎర్ర బుచ్చమ్మ, తూరుబాక గ్రామం కుమ్మరికుంట్ల సాంబశివరావు తండ్రి చిన్న గోపయ్య పెద్దకర్మ కార్యక్రమానికి గురువారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు హాజరై మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ... సిపిఎం పార్టీకి వీరిద్దరూ అనేక ఉద్యమ పోరాటాలలో పాల్గొని ప్రజా ఉద్యమాలను ముందుండి పనిచేసిన మహా నాయకులని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.బ్రహ్మాచారి, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, గడ్డం స్వామి, మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, సున్నం గంగ ,బండారు శరత్, బొల్లి సూర్యచంద్రరావు, బొల్లి సత్యనారాయణ, ఎర్రంశెట్టి రామారావు, కొమరం చంటి, పాయం భద్రయ్య, పాయం నరసింహారావు, ముత్యాలరావు, మల్లారెడ్డి, తోడం తిరుపతిరావు, నకిరికంటి నాగరాజు, సోయం వీర్రాజు, భూపేందర్ మహేంద్ర నాథ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ సేవలను ఏజెన్సీ వాసులు సద్వినియోగం చేసుకోవాలి

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*చర్ల, ప్రభాతవార్త :*



మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనుల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిన 108 అంబులెన్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని దానిని గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకటరావు అన్నారు. గురువారం సత్యనారాయణపురం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన 108 వాహనాన్ని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్యం వారి సంరక్షణ ధ్యేయంగా జిల్లా వైద్యశాఖ అధికారి చొరవతో సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 వాహనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వైద్య సిబ్బంది తప్పనిసరిగా మారుమూల ప్రాంతాలలోని ముఖ్యంగా గర్భిణీ స్త్రీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వారికి ప్రత్యేకంగా సేవలందించాలని అన్నారు. చర్ల మండలంలోని గిరిజన ప్రజలు తప్పనిసరిగా వైద్యం పరంగా ఏ సమస్య వచ్చినా వెంటనే 108కి ఫోన్ చేసి వాహనాన్ని తెప్పించుకొని వైద్య సేవలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం వైద్యాధికారులు దివ్య, నగేష్ ఇతర సంబధిత అధికారులు, స్థానిక మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది బాబూరావు, ఉమారాణి, శ్రీదేవి తిరుపతమ్మ పాల్గొన్నారు.

